
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 23 | సంచిక : 97 | ది.19-6-2024 | విజయవాడ | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## చంద్రబాబు ని కలిసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**వెలగపూడి,జూన్ 18 (వార్తాప్రభ) :** సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి సీఎం సాదరంగా ఆహ్వానం పలికారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారి సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ కు వచ్చిన పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి ఆలింగనం చేసుకుని స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ సీఎంను కలిశారు.

# పీఎం -కిసాన్'నిధుల విడుదల.. రైతుల ఖాతాలోకి రూ..20 వేల కోట్లు



**వారణాసి,జూన్ 18 (వార్తాప్రభ) :** రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎం-కిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విడుదల చేశారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని తన సొంత నియోజకవర్గమైన వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళన్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి. నరేంద్ర మోదీ ఈనెల 9వ తేదీన వరుసగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ మరుసటి రోజు పీఎంవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన.. 'పీఎం కిసాన్' 17వ వాయిదా చెల్లింపు దస్త్రంపైనే తొలి సంతకం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2018 నుంచి ఈ పథకం అమలు చేస్తోంది. దీనికింద అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ.2వేలు చొప్పున మొత్తం రూ.6 వేలు పెట్టుబడి సాయంగా ఇస్తోంది.

# మూడు రోజుల ముందుగానే ఏపీ అసెంబ్లీ..



**విజయవాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** టీడీపీలో సీనియర్ నాయకుడైన బుచ్చయ్య చౌదరి ప్రొటెం స్పీకర్ గా వ్యవహరిస్తారని తెలుస్తోంది. అసెంబ్లీ స్పీకర్ గా చింతకాయల అయ్యన్న పాత్రుడికి అవకాశం ఇవ్వబోతున్నట్టు చెబుతున్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల విషయంలో మళ్లీ మార్పు జరిగింది. ముందుగా ఈనెల 19న సమావేశాలు జరుగుతాయని అనుకున్నారు. ఆ తర్వాత 24వతేదీ నుంచి మూడు రోజులపాటు సమావేశాలుంటాయని అధికారిక ప్రకటన విడుదలైంది, తీరా ఇప్పుడు సమావేశాలను 21వతేదీ నుంచి మొదలు పెట్టాలని ఫిక్స్ అయ్యారు. 21వతేదీతో మొదలై కేవలం రెండు రోజులపాటు సమావేశాలు జరుగుతాయని తెలుస్తోంది. ఈమేరకు ప్రభుత్వం తాజాగా ప్రకటన విడుదల చేసింది. ఏపీ అసెంబ్లీ ఈనెల 21, 22 తేదీల్లో సమావేశమవుతుందని తెలిపింది.

**వైసీపీ మీటింగ్..?** ఈనెల 19న జగన్ పులివెందుల పర్యటనకు వెళ్తారు. తిరిగి 21న తాడేపల్లికి చేరుకుంటారు. 22వతేదీన వైసీపీ తరపున పోటీ చేసిన అభ్యర్థులందరితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు ముందుకు జరగడంతో జగన్ టూర్ పై ఆ ప్రభావం ఉంటుందని అంచనా వేస్తున్నారు. 21, 22 తేదీల్లో జరిగే అసెంబ్లీ సమావేశాలకు జగన్ సహా ఆ పార్టీ తరపున గెలిచిన 11మంది ఎమ్మెల్యేలు అందుబాటులో ఉండాలి. మరి జగన్ టూర్, నేతల మీటింగ్ కి సంబంధించి షెడ్యూల్ మారుతుందేమో చూడాలి.

# ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నిక



**న్యూఢిల్లీ,జూన్ 18 (వార్తాప్రభ) :** నాలుగు రాష్ట్రాల్లోని ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జులై 12న ఉప ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఎలక్షన్ కమిషన్ (ఇసి) మంగళవారం ప్రకటించింది. ఎమ్మెల్సీల రాజీనామాలతో ఐదింటిలో మూడు స్థానాలకు ఉప ఎన్నిక తప్పనిసరైందని ఇసి తెలిపింది. అనర్హత వేటు కారణంగా మరో రెండు స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి జగదీష్ షెట్టర్ ఈ ఏడాది జనవరిలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్న ధార్వాడా సెంట్రల్ స్థానం అసెంబ్లీ ఎన్నికలకు టిక్కెట్ నిరాకరించడంతో బిజెపిని వీడి కాంగ్రెస్‌లో చేరారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు తిరిగి బిజెపిలో చేరి ఎంపిగా గెలిచారు. యుపిలోని సమాజ్ వాది పార్టీ అభ్యర్థి మౌర్య ఈ ఏడాది ఫిబ్రవరిలో పార్టీకి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. సిట్టింగ్ సభ్యులపై అనర్హత వేటు వేయడంతో ఎపి, బీహార్‌లలో ఒక్కోసీటు ఖాళీ అయింది. ఏప్రిల్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పార్టీకి రాజీనామా చేయడంతో ఎపి శాసనమండలిలో మరోస్థానం ఖాళీ అయింది.





మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్ మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు మంగళవారం భూమి పూజ చేసిన తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
-హైదరాబాద్,జూన్ 18 (వార్తాప్రభ) :

# ఈవీఎంలపై వైఎస్ జగన్ సంచలన ట్వీట్!

- ఈవీఎంల బదులు బ్యాలెట్లు వాడాలన్న వైసీపీ అధినేత
- అభివృద్ధి చెందిన దేశాలు ఎన్నికల్లో బ్యాలెట్‌నే వాడుతున్నాయన్న జగన్
- మనం కూడా అదే దిశగా పయనించాలి



**గుంటూరు,జూన్ 18 (వార్తాప్రభ) :** ఈవీఎంలపై విమర్శలు వస్తున్న వేళ ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాజాగా సంచలన ట్వీట్ చేశారు. ఈవీఎంలపై నమ్మకం సన్నగిల్లుతున్న వేళ పేపర్ బ్యాలెట్లు ఉపయోగించడం మంచిదని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు జగన్ ఎప్పుడూ నేరుగా ఈవీఎంలను టార్గెట్ చేయలేదు. అనుమానాలు కూడా వ్యక్తం చేయలేదు. కానీ తొలిసారి ఆయన ఈవీఎంల గురించి సంచలన ట్వీట్ చేశారు. న్యాయం జరగడం మాత్రమే కాదు, కనిపించాలి. అలాగే ప్రజాస్వామ్యం బలంగా ఉండటమే కాకుండా నిస్సందేహంగా కనిపించాలి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ప్రతి అభివృద్ధి చెందిన ప్రతీ ప్రజాస్వామ్య దేశంలో నిర్వహించే ఎన్నికల పద్ధతుల్లో ఈవీఎంలు కాకుండా పేపర్ బ్యాలెట్లు ఉపయోగిస్తున్నారు. మన ప్రజాస్వామ్య నిజమైన స్ఫూర్తిని నిలబెట్టుకోవడంలో మనం కూడా అదే దిశగా పయనించాలని జగన్ ట్వీట్ చేశారు. కాగా, ఈవీఎంలపై చర్చ జరుగుతున్న వేళ జగన్ చేసిన ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమైంది.

# పవన్ కళ్యాణ్ క్యాంప్ కార్యాలయం ఇరిగేషన్ అతిథి గృహం

- గన్నవరం ఎయిర్‌పోర్టులో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు ఘన స్వాగతం

(ఇస్కా రాజేష్ బాబు)



**అమరావతి,జూన్ 18 (వార్తాప్రభ) :** ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విజయవాడకు చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో వచ్చిన ఆయనకు గన్నవరం ఎయిర్‌పోర్టులో జనసేన నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో మంగళగిరి పార్టీ కార్యాలయానికి బయల్దేరారు. పవన్ కళ్యాణ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారి సచివాలయానికి వెళ్తున్నారు. రెండో బ్లాక్‌లోని తన ఛాంబర్‌ను పరిశీలించనున్నారు. మంత్రిగా బుధవారం ఆయన తన ఛాంబర్‌లో బాధ్యతలు తీసుకోనున్నారు. సచివాలయంలో తన ఛాంబర్‌ను పరిశీలించిన అనంతరం సీఎం చంద్రబాబును ఆయన మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం ఉందని సమాచారం. పవన్ కళ్యాణ్‌కు సోమవారం ఛాంబర్ కేటాయించారు. రెండో బ్లాక్‌లోని మొదటి అంతస్తులో 212 గదిని కేటాయించడం జరిగింది. ఇక చంద్రబాబు మంత్రివర్గంలో పవన్ కళ్యాణ్‌కు డిప్యూటీ సీఎం పదవితో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, అటవీ, పర్యావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖలను కేటాయించిన విషయం విదితమే.

**డిప్యూటీ సీఎం క్యాంపు ఆఫీసుకు విశాల ప్రాంగణం**

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ క్యాంప్ కార్యాలయంగా ఇరిగేషన్ గెస్ట్‌హౌస్ ను ప్రభుత్వం కేటాయించింది. విజయవాడలోని సూర్యారావుపేటలో ఉన్న ఇరిగేషన్ గెస్ట్‌హౌసను గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో దేవినేని ఉమా జలవనరుల మంత్రిగా ఉన్నప్పుడు విశాలంగా నిర్మించారు. తర్వాత గత ప్రభుత్వంలో మంత్రి బొత్స సత్యనారాయణకు ఈ అతిథి గృహాన్ని కేటాయించారు. అలాగే, సచివాలయంలో గతంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పేషీ ఐదో బ్లాక్‌లో ఉండేది. ఇప్పుడు పవన్‌తో పాటు జనసేన మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కూడా రెండో బ్లాక్‌లో మొదటి అంతస్తులో కేటాయించారు. ఇప్పటికే ఈ బ్లాక్ గ్రౌండ్‌ఫ్లోర్‌లో పేషీని మంత్రి నారాయణకు అప్పగించారు. సీఎం పేషీ ఒకటో బ్లాక్ వద్ద ఉండటంతో, పవన్ పేషీలు రెండోబ్లాక్‌లో ఉంటే అందుబాటులో ఉంటుందని ఆ మేరకు కేటాయింపులు చేసినట్లు తెలుస్తోంది.

# రాష్ట్రంలోని ఆలయాల పూర్వవైభవానికి కృషి

- దేవాలయ భూములు, ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు
- అన్యాక్రాంతమైన భూముల వివరాలు సేకరిస్తాం
- దేవాదాయశాఖ ప్రక్షాళనతో హిందూధర్మ పరిరక్షణకు పెద్దపీట
- రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి



**నెల్లూరు,జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి సారించి ఆలయాల పూర్వవైభవానికి కృషి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నెల్లూరు సంతపేటలోని మంత్రి నివాసంలో ఆయన తనను కలిసిన విలేఖర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా మం త్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక శతాబ్దాల చరిత్ర గల ఆలయాలు ఎన్నో ఉన్నాయని, వీటి అభివృద్ధి, పునర్నిర్మాణ పనులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడితో మాట్లాడి చర్యలు చేపడ్తామన్నారు. ప్రధాన ఆలయాలను మరింత పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేవాదాయ శాఖలో ప్రక్షాళన చేపట్టి సమూల మార్పులకు శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి చెప్పారు. అనేక ఆలయాలకు ఎన్నో వందల ఎకరాల్లో భూములు, ఆస్తులు వున్నా ఆలయాలు అభివృద్ధికి నోచుకోకుండా వుండిపోయాయని, ఇలాంటి ఆలయాలను గుర్తించి దేవాలయాల ఆస్తుల పరిరక్షణకు చట్టప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. అనేక దేవాలయాల భూములు, ఆస్తులను ఇతరులు అన్యాక్రాంతం చేసి కబ్జాలకు పాల్పడి వున్నారని, వీటిని గుర్తించి అధికారులతో సమీక్షించి చట్టప్రకారం ముందుకెళ్తామన్నారు. భవిష్యత్‌లో ఆలయాలను అభివృద్ధిచేసి ఆధ్యాత్మిక భావనను పెంపొందించి హిందూ ధర్మ పరిరక్షణకు కృషిచేయడమే ప్రధానలక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ప్రజాపాలన మొదలైంది: భువనేశ్వరి



**మంగళగిరి, జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో హింసాత్మక పాలన పోయి ప్రజాపాలన మొదలైందని ముఖ్యమంత్రి చంద్రబాబు భార్య భువనేశ్వరి అన్నారు. ఎక్కడ చూసినా ప్రజలు తామే గెలిచామన్న సంతోషంలో ఉన్నారని ఆమె ఎక్స్ ట్వీట్ చేశారు. "నిజం గెలవాలి' కార్యక్రమంలో ప్రజల ఆవేదన చూశా. వారి బాధలు విని, సమస్యలు తెలుసుకున్నా. కూటమి ప్రభుత్వం ప్రజలకు ప్రజాపాలన అందిస్తుంది. ఇకపై రాష్ట్ర ప్రజలకు అంతా మంచే జరుగుతుంది. ఆ నమ్మకం నాకుంది' అని ఆమె పేర్కొన్నారు.

# గృహనిర్మాణాలు సకాలంలో పూర్తి చేయటానికి కార్యా చరణ ప్రణాళిక రూపొందించాలి

- గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కొలుసు.పార్థసారధి ఆదేశం
- గృహనిర్మాణ శాఖ పై ఉన్నత స్థాయి సమీక్ష



**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న గృహాలను సకాలంలో పూర్తి చేయటానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర, సంభందాల శాఖ మంత్రి శ్రీ కొలుసు.పార్ధ సారధి అధికారులను ఆదేశించారు.రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌర, సంభందాల శాఖ మంత్రి గా ఇటివల భాద్యతలు స్వీకరించిన మంత్రి శ్రీ పార్ధసారధి మంగళవారం గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయంలో గృహనిర్మాణ సంస్థలో అమలు జరుగుతున్న అభివృద్ధి పనులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించేరు.ఈ సమావేశంలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజేయ్ జైన్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీమహమ్మద్ దివాన్ మైదెన్ , రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గిరీష,ఇతర ఉన్నతాధికారులు,పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్ ,గుంటూరు జిల్లాల గృహనిర్మాణ శాఖ హెడ్ లు, పాల్గొన్నారు.లబ్దిదారులకు అన్ని సౌకర్యాలు తో గృహాలు నిర్మించే భాద్యత ప్రభుత్వాని పై ఉందని,అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి, లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించేరు.నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయి,ప్రతి కాలానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించ టానికి తీసుకోవాల్సిన చర్యల పై నివేదికలు సిద్ధం చేయాలని ఆయన సూచించేరు.గృహనిర్మాణాలు సాకాలంలో పూర్తీ చేయటానికి అవసరమైన సిబ్బంది ఉండాలని,క్షేత్ర స్థాయిలో పనిచేయాల్సిన సిబ్బందని ఏవిధంగా నియమించుకోవాలి,ఇతర ప్రభుత్వ విభాగాలులో పనిచేస్తున్న సిబ్బందిని డెప్యుటేషన్ లో తీసుకోవటం,రిటైరు అయిన ఉద్యోగులను పౌర సేవల ద్వారా తీసుకోవటం తదితర అంశాల పై నివిదిక తయారు చేయాలని,దాని పై ముఖ్యమంత్రి తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుందామని మంత్రి తెలియచేసేరు. కాలనీలలో మౌలిక సదుపాయాలు కలుగ చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించటానికి గల అవకాశాల పై నివేదికలు రూపొందించాలని,కేంద్ర మంత్రులు,అధికారులుతో చర్చించి నిధులు విడుదల అయ్యే విధంగా కృషి చేద్దామని మంత్రి అధికారులకు సూచించేరు.ఆప్షన్-3 కింద నిర్మాణాలు చేపడుతున్న గుత్తెదారులతో సమావేశాలు నిర్వహించాలని,వారితో చర్చించి సకాలంలో గృహాలు పూర్తీ చేయటానికి అవసరమైన అన్ని చర్యలను తీసుకోవాలని మంత్రి స్పష్టం చేసేరు.రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ అజయ్ జైన్ సంస్థలో అమలు జరుతున్న అభివృద్ధి కార్యకలాపాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. లబ్దిదారులకు మరింత సౌకర్యవంతంగా గృహాలు నిర్మించటానికి అవసరమైన కార్యాచరణను రూపొందించి నివిదేకను త్వరలో అందచేస్తామని మంత్రికి తెలియ చేసేరు. మంత్రి గా పదవీ భాద్యతలు స్వీకరించిన తరువాత తొలిసారి గా గృహనిర్మాణ సంస్థ ప్రధాన కార్యాలయానికి వచ్చిన మంత్రికి గృహనిర్మాణ శాఖ అధికారులు,సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

# ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్,జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పెరిగిన పంట మార్పిడి ఆవశ్యకత దృష్ట్యా, తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు వివిధ ఉద్యాన పంటలలో సూక్ష్మ సేద్యం కొరకు రాయితీలు ఇస్తూ పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుంది. 2023-24 సం.కి గాను 59,261 ఎకరాలు కొత్తగా ఆయిల్ పామ్ సాగులోకి తీసుకురావడం జరిగింది. 2023-24 సం.కి గాను ఆయిల్ పామ్ సాగు పథకం కింద, కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లను విడుదల చేయడం జరిగింది. దీనికి రూ.53.40 కోట్ల రాష్ట్ర వాటా కలుపుకుని మొత్తం రూ.133.50 కోట్లు విడుదల చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇవ్వడం జరిగింది. ఈ మొత్తంలో 2023-24 సం.లో కేవలం రూ.32.72 కోట్లు మాత్రమే విడుదల చేయగా, వివిధ కారణాల చేత రూ.100.76 కోట్లు పెండింగ్ లో పెట్టడం జరిగింది.

# విశాఖకు మళ్లీ పూర్వవైభవం తెస్తాం

- అమరావతి, పోలవరం పూర్తి చేయడమే మా ప్రధాన లక్ష్యం
- టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్



**విశాఖపట్నం, జూన్ 18 (వార్తాప్రభ) :** రాజధాని అమరావతికి సంబంధించిన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు యాదవ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్ల ఏర్పాటును ప్రజలంతా హర్షిస్తున్నారని తెలిపారు. విశాఖలో ఆయన మీడియాతో మాట్లాడారు. "రాష్ట్రానికి రాజధానిగా అమరావతి కాబోతోందని గర్వంగా చెబుతున్నాం. అమరావతి, పోలవరం రెండూ పూర్తిచేయడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆర్థిక రాజధానిగా విశాఖను చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. దేశంలోనే నంబర్ వన్ ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతాం. రాజధాని పేరు చెప్పి గంజాయి రాజధానిగా మార్చేసిన ఘనత వైసీపీ ది. గంజాయి నిర్మూలనకు పూర్తి చర్యలు చేపట్టే కార్యాచరణ సిద్ధమవుతోంది. విశాఖకు మళ్లీ పూర్వవైభవం కల్పించే బాధ్యత మాదని ఆయన చెప్పారు.


## పాస్‌పోర్టు పోయినది

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ అర్బన్, అజిత్‌సింగ్‌నగర్, డాబాకొట్ల సెంటర్, డోరు నెం.43-106/1-67ఎల్ కాపురస్తురాలు సయ్యద్ అబ్దుల్ కరీం బాషా గారి కుమార్తె అబిదా అక్తేర్ అను నేను ఇల్లు మారే సందర్భములో నా ఒరిజినల్ పాస్‌పోర్టు నెం.T4173779, విజయవాడ మరియు నా కుమార్తె ఇనారా ఫాతిమా ఖాన్ పాస్‌పోర్టు నెం. 132253605, యు.కె.లో జారీచేయబడిన పాసుపోర్టులు మరియు రెసిడెన్స్ పర్మిట్ నెం.RX4540641 పోయినవి. వెంటనే పరిసర ప్రాంతంలో వెదకిననూ కనిపించలేదు. సదరు పాసుపోర్టులను ఉపయోగించి, ఎవ్వరైనా ఎటువంటి అన్యాక్రాంతములు జరిపిన యెడల చట్టప్రకారం తీసుకునే యావత్తు చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయుచూ, ఎవరికైనా ఒరిజినల్ పాసుపోర్టులు దొరికినచో నాకు తెలియపరచినచో తగిన పారితోషకం ఇవ్వబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

సెల్ నెం. 9393516161

## వార్తాప్రభ - పంచాంగం

**బుధవారము 19-6-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

జ్యేష్ఠ మాసం

శుక్ల పక్షము, గ్రీష్మ ఋతువు

**బుధవారము, జూన్ 19, 2024**

**రాహుకాలం** - 12:18 నుండి 13:56 వరకు

**యమగండం** - 07:21 నుండి 09:00 వరకు

**అమృత ఘడియలు** - 08:03 నుండి 09:45 వరకు

**దుర్ముహూర్తం** - 11:38 నుండి 12:30 వరకు

**తిథి** - ద్వాదశి 07:28 వరకు

**నక్షత్రం** - విశాఖ 17:23 వరకు




వార్తాప్రభ తెలుగు దినపత్రిక క్లాసిఫైడ్స్

రోజుకు రూ.300/- మాత్రమే

మినిమం 1X6 నెలకు : రూ.1999/-

మరిన్ని వివరాలకు : 9347993188

- అమ్మకం
- అద్దెకు
- కంప్యూటర్
- ఫర్నీచర్స్
- స్థలం
- ఆటోమొబైల్స్
- కావలెను
- సర్వీసు


## వార్తాప్రభ - రాశిఫలాలు




ఈరోజు త్రిపుష్కర యోగం, సిద్ధి యోగం వేళ మిధునం, ధనస్సుతో సహా ఈ 5 రాశుల వ్యాపారులకు విశేష లాభాలు రానున్నాయి. ఈ నేపథ్యంలో మిగిలిన రాశుల వారికి ఎలాంటి ఫలితాలు రానున్నాయంటే...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులకు కొంత పురోగతి లభిస్తుంది. ఈరోజు మీరు భూమి, ఆస్తికి సంబంధించిన విషయాలలో మంచి ప్రయోజనాలను పొందే బలమైన అవకాశం ఉంది. మీ జీవిత భాగస్వామి మద్దతుతో మీ లక్ష్యాలు ఈరోజు సాధించబడతాయి.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు నగదు కొరతను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అయితే లావాదేవీల్లో జాగ్రత్తగా ఉండాలి. పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే విద్యార్థులు ఏకాగ్రతతో మెలగాలి. మిత్రులతో దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు మాట, ప్రవర్తన రెండింటిపై సంయమనం పాటించాలి. ఇది జరిగితే, మీరు నష్టపోవాల్సి రావొచ్చు. ఈరోజు వ్యాపారాన్ని ప్రారంభించడానికి కొత్త మార్గాలు సుగమం చేయబడతాయి. పెట్టుబడి కూడా మీకు లాభదాయకంగా ఉంటుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ఆఫీసులో కొంత ఇబ్బందిగా ఉంటుంది. అయితే కష్టపడి పనిచేయడం ద్వారానే మీ పని విజయవంతమవుతుంది. కార్యాలయంలో మీ హక్కులు, బాధ్యతలు కూడా పెరుగుతాయి. అయితే, మీరు స్నేహితుల నుండి కొంత నిరాశను ఎదుర్కోవాల్సి ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు జీవిత భాగస్వామితో సంబంధాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీరు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందుతారు. ఇది మీ మనస్సును సంతోషంగా ఉంచుతుంది. వ్యాపారంలో నమ్మకంతో చేసే ప్రయత్నాలు సఫలమవుతాయి.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు శరీరంలో ఏదైనా సమస్య చాలా కాలంగా ఉంటే అది ఈరోజు మెరుగుపడుతుంది. మీ పిల్లల భవిష్యత్తుకు సంబంధించిన కొన్ని శుభవార్తలు ఈరోజు వినొచ్చు. ఇది కుటుంబంలో సంతోషాన్ని నింపుతుంది.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు రాజకీయాలతో ముడిపడి ఉన్న వ్యక్తులు ఈరోజు మంచి ప్రయోజనాలు పొందే అవకాశం ఉంది. మీరు చేసిన పనికి సమాజంలో ప్రశంసలు లభిస్తాయి. మీ జీవితంలో ఏదైనా సమస్య ఉంటే, అది ఈరోజు ముగుస్తుంది.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు ప్రేమ జీవితంలో కొత్తగా ఉంటుంది. మీ సంబంధాలు మరింత బలపడతాయి. మీ జీవిత భాగస్వామితో మాట్లాడటం వలన మీ సంబంధాలలో జరుగుతున్న అపార్థాలు తొలగిపోయి ప్రేమ పెరుగుతుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు అన్ని అడ్డంకులను అధిగమించే అవకాశం ఉంది. మీరు తక్కువ దూరాలకు కూడా ప్రయాణించొచ్చు. ఇది మీకు లాభదాయకంగా ఉంటుంది. వ్యాపారంలో మీ ప్రయత్నాల వల్ల మీ కోరికలు నెరవేరుతాయి.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో ఉద్యోగులు కార్యాలయంలో సహోద్యోగుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. లేదంటే మీకు ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ సాయంత్రం పుణ్య కార్యాలలో ఎక్కువ సమయం గడుపుతారు.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంలోని చిన్న పిల్లలతో సరదాగా గడుపుతారు. భవిష్యత్తు కోసం కొన్ని పొదుపు పథకాల్లో కూడా పెట్టుబడి పెడతారు. కొత్త ప్రణాళికలను పూర్తి చేయడానికి వ్యాపార తరగతికి ఇది చాలా అనుకూలమైన సమయం.

**మీన రాశి వారి ఫలితాలు ..** ఈ రాశి వారు ఈరోజు కొత్త వ్యాపారాన్ని ప్రారంభించాలనుకుంటే, మీ జీవిత భాగస్వామి నుండి మీకు పూర్తి మద్దతు లభిస్తుంది. ఆస్తికి సంబంధించి ఏదైనా వివాదం ఉంటే, అది కూడా ఈరోజుతో ముగుస్తుంది. మీరు కుటుంబ సమస్యలకు ముగింపు ఇవ్వడానికి కూడా ప్రాధాన్యత ఇస్తారు.

# కష్టాలు వింటూ...కన్నీళ్లు తుడుస్తూ...!

- మీ వెంట నేనున్నాంటూ "ప్రజాదర్బార్" లో లోకేష్ భరోసా





**మంగళగిరి,జూన్ 18 (వార్తాప్రభ) :** మంగళగిరి ప్రజల సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు రాష్ట్ర మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చేపట్టిన ప్రజాదర్బార్ కష్టాల్లో ప్రజలకు భరోసా కలిగిస్తోంది. ప్రతిరోజూ వందల సంఖ్యలో ప్రజలు ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా ఉండవల్లి నివాసానికి చేరుకుని యువనేతకు తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రజలు చెబుతున్న సమస్యలను సావధానంగా వింటున్న యువనేత లోకేష్ వారందరికీ మనోధైర్యాన్నిస్తూ మీకు అండగా నేనున్నానంటూ భరోసా ఇస్తున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఆయాశాఖల అధికారులకు పంపి నిర్ణీత సమయంలో పరిష్కరించేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నివసించే ఉండవల్లి నివాసంలోనే లోకేష్ ఉంటున్నారు. సాధారణంగా సిఎం నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఉంటుంది. గతంలో జగన్ నివాసం వద్ద అయితే దాదాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డునే బ్లాక్ చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే చంద్రబాబు నివాసం వద్ద ప్రజలకు ఎటువంటి ఆంక్షలు లేవు. వందలమంది ప్రజలు సమస్యలు చెప్పుకునేందుకు ఉండవల్లి నివాసానికి విచ్చేసినప్పటికీ ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి లోకేష్ ప్రతిఒక్కరినీ కలుసుకుని వారి సమస్యలు వింటున్నారు. మంగళగిరి ప్రజల కోసం తమ ఇంటి ద్వారాలు తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో చెప్పిన మాటను ప్రజాదర్బార్ ద్వారా నిరూపిస్తున్నారు. మంగళవారం ఉదయం కూడా పెద్దసంఖ్యలో ప్రజలు లోకేష్ ను కలుసుకుని తమ సమస్యలు చెప్పుకున్నారు. మంగళగిరికి చెందిన 70 ఏళ్ల గుండూరు వెంకట సుబ్బమ్మ తనకు పెన్షన్ వితంతు మంజూరు చేయించి ఆదుకోవాలని లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తాడేపల్లి సుందరయ్య నగర్ కు చెందిన బి.దుర్గా ప్రసాద్ తమకు ఇంటిపట్టా ఇప్పించడంతో పాటు తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మంగళగిరి 19వ వార్డుకు చెందిన చిల్లపల్లి వీరమ్మ తల్లిలేని తన మనవడి చదువుకు ఆర్థికసాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలగించిన ఒంటరి మహిళ పెన్షన్ ను పునరుద్ధరించాలని మంగళగిరి 12వ వార్డుకు చెందిన టి.జయమణి కోరారు. చేనేత కార్మికురాలైన తనకు ఇంటి స్థలం మంజూరుచేయించి ఆదుకోవాలని మంగళగిరి కొప్పురావుకాలనీకి చెందిన గంజి లత నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. మీ-సేవ వ్యవస్థపై ఆధారపడిన వారికి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ మీ-సేవ సంస్థ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. విజయవాడలో నిరసన సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా సిపిఎస్ ఉద్యోగులపై నమోదు చేసిన 1600 కేసులను రద్దు చేయాలని ఏపీ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయుష్మాన్ హెల్త్ క్లినిక్ లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను రెగ్యులర్ చేయడంతో పాటు, 23శాతం వేతన సవరణ, 9 నెలల జీతాల పెండింగ్ వంటి సమస్యలను పరిష్కరించాలని ఏపీఎంసీఏ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. బీటెక్ చదివిన తన కుమారుడికి ఉద్యోగం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.దుర్గామల్లేశ్వరి కోరారు. ఆయా సమస్యలను విన్న నారా లోకేష్.. సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు.

# వైసీపీ నాయకులను నమ్మి మోసపోయాం

- ఆదుకోవాలి ఎమ్మెల్యే పంతం నానాజీని కన్నీటితో వేడుకొంటున్న వాలంటీర్లు



**కాకినాడ రూరల్,జూన్ 18 (వార్తాప్రభ) :** వైకాపా ప్రభుత్వంలో వాలంటీర్లుగా పనిచేస్తున్న మమ్మల్ని ఆ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు మోసం చేశారని, వారి ఒత్తిడిలతో రాజీనామా చేయాల్సివచ్చిందని కొంతమంది వాలంటీర్లు కన్నీటి పర్యంతమయ్యారు. గత ఏప్రిల్ లో రాజీనామా చేసిన పలువురు వాలంటీర్లు మంగళవారం ఎమ్మెల్యే పంతం నానాజీని ఆయన నివాసంలో కలిసి తమ దుస్థితిని వివరించారు.వైకాపా నాయకుల ఒత్తిడితోనే బలవంతంగా రాజీనామా చేయాల్సి వచ్చిందని వివరించారు. రాజీనామా చేయకుంటే వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనని అప్పుడు మీ పోస్టులు ఉండవని, స్థానిక నాయకులు హెచ్చరించారని చెప్పారు.ఇప్పుడు ఎలా బతకాలో తెలియడం లేదని తమను ఆదుకోవాలని కోరారు.వాలంటీర్ల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్తారని కాకినాడ రూరల్ నియోజవర్గానికి చెందిన కొంత మంది వాలంటీర్లు పంతం నానాజీని కలిసి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థకు వ్యతిరేకం కాదని, ప్రభుత్వం నుంచి గౌరవ వేతనం పొందుతూ వైసీపీకి సేవలు చేసే వారిని మాత్రమే తాము వ్యతిరేకించామన్నారు.కొందరు వైసీపీ మాయలో పడి ఆపార్టీకి సేవ చేసేందుకు రాజీనామాలు చేసి మోసపోయారన్నారు.ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు,మా అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేసేలా కృషి చేస్తానని పంతం నానాజీ హామీ ఇచ్చారు.

# గృహ ప్రవేశం చేసిన హెూంమంత్రి



**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** విజయవాడలోని కొత్త ఇంట్లోకి హెూం మంత్రి వంగలపూడి అనిత గృహ ప్రవేశం చేశారు. కొత్త ఆటోనగర్లోని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్ కు చెందిన నాలుగు అంతస్తుల భవనాన్నే.. ఇకపై హెూంమంత్రి తమ నివాసంగా నిర్ణయించుకున్నారు. ఆమె కుమార్తెతో కలిసి పూజాకార్యక్రమాలు నిర్వహించి గృహ ప్రవేశం చేశారు. ఇకపై హెూంమంత్రి క్యాంప్ ఆఫీస్ గా ఇదే భవనంని మంత్రి వంగలపూడి అనిత వినియోగించనున్నారు.

# విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే మార్గము

- యోగా గురువు పూజ్య శ్రీ సచ్చిదానంద యోగి



**కాకినాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం,శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కాకినాడ ఆది గురు యోగ పీఠం వారిచే అంతర్జాతీయ యోగా అవగాహన వారోత్సవాల్లో భాగంగా "యోగ" అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ,పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డా.బి ఈ వి ఎల్. నాయుడు తెలిపారు.భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పదవ అంతర్జాతీయ యోగా వారోత్సవ వేడుకలు ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా డా.బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ మానసిక, శారీరక సామర్థ్యాన్ని పెంచి గొప్ప వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి యోగాను మించిన సాధన మరొకటి లేదని అన్నారు. "మహిళా సాధికారితకై యోగ" అనే ఈ సంవత్సరపు థీమ్ ను వివరించారు. శ్రీ మానికిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ మానికిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల లక్ష్యసాధనకు యోగ సాధనే సరైన మార్గమని పిలుపునిచ్చారు. అనంతరం ఆది గురు యోగపీఠం వ్యవస్థాపకులు,యోగా గురువు పూజ్యశ్రీ సచ్చిదానంద యోగిజీ ఓంకారంతో యోగా కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులచే సూక్ష్మవ్యాయమాలు,ఏకాగ్రతకు సంబంధించిన యోగాసనాలు వేయించారు.అష్టాంగ యోగ మార్గాలను వివరించి,సూర్య నమస్కారాలు,ధ్యానము,యోగ క్రియల వలన కలిగే ప్రయోజనాలను తెలిపారు. ప్రతి వ్యక్తికి యోగ తన దినచర్యలో భాగం కావాలని,జంక్ ఫుడ్ కి దూరంగా ఉంటూ,సరైన జీవన మార్గం ఎంచుకోవాలని, యోగా చేయడం వలన రోగాలను దూరం చేయవచ్చని తెలిపారు. అనంతరం డాక్టర్ నాయుడు తమ విద్యార్థులకు యోగాపై అవగాహన కల్పించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సచ్చిదానంద యోగికి ధన్యవాదాలు తెలిపి సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా.నల్లమిల్లి శేషారెడ్డి,డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డా. నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి ఎల్ దివాకర రావు, యోగ గురువులు టి తేజేశ్వరరావు, జె.భారతి,ఎల్ .సత్య శివకుమార్ ,వి.వెంకట్ మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల నెల వారీ పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి.....

- ఉన్నత పాఠశాలలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత సమస్య ను పని సర్దు బాటు ద్వారా అధిగమించాలి.....
- డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి.......





**విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయుల కు నెల వారీ పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని ఉన్నత పాఠశాలలలో సబ్జెక్ట్ టీచర్ల కొరత సమస్యను పని సర్దుబాటు ద్వారా అధిగమించాలని డెమొక్రటిక్ పిఆర్టియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను నూతన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.డెమొక్రటిక్ పి ఆర్ టి యు. ఎన్టీఆర్ జిల్లా శాఖ ఈ రోజు విజయవాడలో సంఘ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం మరియు శిక్షణ తరగతులకు ముఖ్య అతిథి గా విచ్చేసిన రాష్ట్ర సంఘ అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల నియామకం జరిగే లోపుగా పని సర్దుబాటు ద్వారా ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత సమస్యను అధిగమించాలని ప్రభుత్వాన్ని కోరారు.. సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా శాఖ అధ్యక్షులు బి జమలయ్య మాట్లాడుతూ జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలని ఒకటి నుండి ఐదు తరగతులను ప్రాథమిక పాఠశాల లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది ప్రభాకర్ మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ టు లలో పిజిటి మరియు ప్రిన్సిపాల్ పోస్టులను ఏర్పాటు చేయాలని ప్రమాణాలతో కూడిన ఇంటర్మీడియట్ విద్యను హై స్కూల్ ప్లస్ టూ లలో అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు నాయకులు అక్బర్ బాషా, నాగేంద్ర, జోజయ్య, కొండ రాజ్ కుమార్,గంగుల నాగేశ్వరరావు మరియు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కలెక్టరు జె.నివాస్ ను కలిసిన ఎమ్మెల్యే పంతం నానాజీ



**కాకినాడ రూరల్,జూన్ 18 (వార్తాప్రభ) :** కాకినాడ రూరల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ జె.నివా స్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నానాజీ.. జిల్లా కలెక్టర్ ను దుశ్శాలువాతో సత్కరించి,కాకినాడ రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

# ఇప్పీ తాజా ప్రచారం ఇప్పీ

- టాస్ ' ని ఆవిష్కరించిన రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా & సూర్య కుమార్ యాదవ్




**తిరుపతి,జూన్ 18 (వార్తాప్రభ) :** సన్‌ఫీస్ట్ ఇప్పీ తమ ఇన్‌స్టాగ్రామ్‌లో తమ తాజా ప్రచారం ' ఇప్పీ టాస్' గురించి వెల్లడించింది. ప్రచారం గురించి ఐటిసి లిమిటెడ్ స్నాక్స్, నూడుల్స్&పాస్తా, ఫుడ్ బిజినెస్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కవితా చతుర్వేది మాట్లాడుతూ సన్‌ఫీస్ట్ ఇప్పీ సన్ ఫీస్ట్ నుండి ప్రముఖ ఇన్‌స్టంట్ నూడిల్ & పాస్తా బ్రాండ్, దేశంలో ఎక్కువ మంది ఇష్టపడే క్రికెటర్లు –రాహుల్ ద్రవిడ్, జస్ప్రీత్ బుమ్రా సూర్య కుమార్ యాదవ్‌ల తో తీర్చిదిద్దిన సరికొత్త ప్రచారంతో ఇది తిరిగి వచ్చిందన్నారు. ఈ వినోదభరితమైన ప్రచారం తో క్రికెట్ ఉత్సాహం తారాస్థాయి చేరుకుందన్నారు.జస్ప్రీత్ బుమ్రా&సూర్య కుమార్ యాదవ్ తమ ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్‌లో 'ది టాస్' గురించి పంచుకున్న పోస్ట్‌ల వెనుక రహస్యం తెలుసుకోవాలనే ఆసక్తి తో ఇప్పటివరకు ఇంటర్నెట్ లో ఆసక్తి నెలకొంది అన్నారు. ఆటగాళ్ల పోస్ట్ ల వెనుక అర్థం తెలియక సతమతమైన అభిమానుల ఆసక్తిని మరింత పెంచుతూ, ఇతరులు కూడా దీనిపై వైరల్ చేశారన్నారు. ఈ నూతన ప్రచారంలో రాహుల్ ద్రావిడ్ ప్రారంభించారన్నారు. ఐటీసి సన్ ఫీస్ట్ ఇప్పి నూతన టీవీసి అందరినీ ఆకట్టుకుంటుందని చెప్పారు.



నూజివీడు శాసనసభ్యులు మంత్రి కొలుసు పార్థసారథి ని మాజీ గ్రంథాలయ చైర్మన్ రోండి కృష్ణ యాదవ్ నేతృత్వంలో కలసిన బందరు నియోజకవర్గ యాదవ సేవా సంఘ నాయకులు పల్లపాటి చినబాబు, గొరి పర్తి రాము, డొక్కు తాతారావు, చింకా చైతన్య మొదలగు యాదవ నాయకులు

-మచిలీపట్నం,జూన్ 18 (వార్తాప్రభ) :



బీసీ వెల్ఫేర్ మంత్రివర్యులు ఎస్ సవితా ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ మాజీ అధ్యక్షులు, విజయవాడ మాజీ కార్పొరేటర్ డాక్టర్ కాకు మల్లికార్జున్ యాదవ్

-విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :

# ప్రయివేటు పాఠశాలల్లో అధిక ఫీజు వసూళ్ళని నియంత్రించాలి

## టియస్ వివిఎన్ జెఏసి నాయకులు పంతం విజయేందర్



**తొర్రూరు జూన్18 (వార్తా ప్రభ)**స్థానికడివిజన్ కేంద్రం లో ప్రయివేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న ప్రయివేట్ పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నిరుద్యోగ జె ఏ సి రాష్ట్ర నాయకులు పంతం విజయేందర్,తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి వెలిశాల శ్యామ్ అన్నారు తొర్రుర్ డివిజన్ కేంద్రం లో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశం లో వారు మాట్లాడుతూ.విద్యను వ్యాపారంగా మలుచుకొని కొన్ని ప్రయివేట్ పాఠశాలలను యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులపై అధిక ఫీజు భారాన్ని మోపుతూ,పాఠ్యపుస్తకాలు అల,టై బెల్టులు పేరుతో వేలాది రూపాయల దండుకుంటున్నారు అందుకే తక్షణమే అధిక ఫీజు వసూళ్ల ను విద్యాశాఖ అధికారులు నియంత్రించాలని కోరారు లేని పక్షంలో మా సంఘాల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ముందు ధర్నాకార్యక్రమంలు నిర్వహిస్తాయమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు శ్రీనివాస్,ప్రావీన,కీర్తన తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిష్యత్తుకు హాస్టళ్ళు ఉపయోగపడతాయి -గౌడ సంఘ నాయకులు



**శేరిలింగంపల్లి,జూన్ 18 (వార్తాప్రభ)**:గౌడ హాస్టల్ ఆధ్వర్యంలో నందిగామ గ్రామంలో నిర్మిస్తున్న నూతన హాస్టల్ భవన నిర్మాణం కోసం శేరిలింగంపల్లికి చెందిన గౌడ ప్రముఖులు పి.వీర్ కుమార్ గౌడ్ రూ.1 లక్ష విరాళాన్ని అందించారు.అందుకు సంబంధించిన చెక్కును శేరిలింగంపల్లి గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,గౌడ హాస్టల్ ఉపాధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్,సంయుక్త కార్యదర్శి అశోక్ గౌడ్ లతో కలిసి హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తి గౌడ్ కి అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ హాస్టల్ అభ్యున్నతి కోసం కృషి చేసే వారికి యావత్ గౌడ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు.యువత భవిష్యత్తుకు హాస్టల్ ఎంతగానో ఉపయోగపడుతుందని, అందుకు దాతల సహకారం అవసరమని అన్నారు.కార్యక్రమంలో గౌడ హాస్టల్ ప్రముఖులు ప్రతాప్ లింగం గౌడ్,జ్ఞానేశ్వర్ గౌడ్,శైలజా గౌడ్,ఆయిలి వెంకన్న గౌడ్,లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 18 (వార్తాప్రభ)** హుస్నాబాద్ పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ రేణుక ఎల్లమ్మను మంత్రి పొన్నం ప్రభాకర్ సతీసమేతంగా దర్శించుకున్నారు. బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


**దావా సమన్లు**
**మహారాజశ్రీ విజయవాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S. NO.** 763/2015
Between :-
Dasireddy Vanaja ... Plaintiff
AND
1. Veeramachineni Venkayamma
2. Dasireddy Durga Bhavani
3. Dasireddy Naga Lakshmi
4. Devanaboina Venkateswara Rao
5. Meka Satya Varaprasad
6. Kommineni Neeraja
... Defendants
To
Meka Satya Varaprasad
S/o. Late Venkateswara Rao,
Aged About 61 Years,
R/o. Flat No. F-3,
Lakshmi Residency, Patamata,
Vijayawada - 7.
.... (Defendant No. 5)
Kommineni Neeraja
W/o. Meka Satya Varaprasad,
S/o. Late Venkateswara Rao,
Aged About 58 Years,
R/o. Flat No. F-3,
Lakshmi Residency, Patamata,
Vijayawada - 7.
... (Defendant No. 6)

పై నంబర్ O.S. No. 763/2015 లో 5 & 6 ప్రతివాదులు అయిన మీకు ఎన్ని పర్యాయములు శ్రీ కోర్టు వారి ద్వారా నమన్లు పంపిననూ, తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయుటకు ది. 25/6/2024వ తేదీనకు వాయిదా అయి వున్నది. కావున, ఆ రోజు ఉదయం గం॥ 10-30 ని॥లకు 5 & 6 ప్రతివాదులు అయిన మీరు గానీ, మీ తరపున న్యాయవాది గారి ద్వారా గానీ, పై కోర్టుకు హాజరై, మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల సదరు దావాను మీ పరోక్షమునందు తీర్మానించగలరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.
వాయిదా తేది : 25-06-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
RAVI RAMA MOHANA RAO
ADVOCATE
Saidatta Towers,
Seshadri Sastry Street,
Governorpet,Vijayawada-520 002.
Mobile : 9848123311
8-6-2024


## కాళ్ళపాలెం డాక్టర్ విగ్రహాన్ని ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు జూన్ 18 (వార్తా ప్రభ)** వైద్యో నారాయణో హరి అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం డాక్టర్ బత్తిన నరసింహారావు (కాళ్ల పాలెం డాక్టర్) అని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ప్రశంసించారు. మంగళవారం మండలంలోని వరాహాపట్నం అగ్రహారం నందు గ్రామస్తులు ఏర్పాటుచేసిన కాళ్ల పాలెం డాక్టర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే కామినేని చేతుల మీదగా విగ్రహావిష్కరణ చేసారు. ముందుగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైద్యాన్ని వ్యాపారంలా కాకుండా సేవా దృక్పథంతో ఎందరో నిరుపేదల ప్రాణాలు కాపాడిన మహనీయులు డాక్టర్ నరసింహారావు అని గుర్తు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావ్, రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు,టిడిపి నాయకులు బొర్రా చలమయ్య, వీరమల్లు నరసింహారావు, పోసిన పాపారావు గౌడ్,పరసా ఏడుకొండలు,కైకలూరు నియోజకవర్గగౌడ సంఘ అధ్యక్షులు పోలగాని నాగరాజు, మొదుగుమూడి లక్ష్మయ్య,పూల రాజీ, కొల్లి బాబి,కట్టా నాగబాబు, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మారగాని గణపతి, చిల్లి ముంత నాగేశ్వరరావు,పడమట సీతారామయ్య,రాగాని మద్ది రామయ్య, పడమటి చంద్రం, చిల్లి ముంత గణపతి,నాగరాజు, దాసరి శ్రీనివాసరావు, పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు

# చిట్టి పొట్టి పాపలకు పెన్నులు, బుక్కులు!!

■ చిన్నారుల భవిష్యత్తు కోసం త్రిశక్తి మాత సంస్థ ■ సమాజ సేవలో ప్రతి ఒక్కరు తరించాలి, జీవించాలి ■ కన్నూరి సతీష్ కుమార్, 20వ డివిజన్ కార్పొరేటర్




**పెద్దపల్లి/ రామగుండం: జూన్ 18 (వార్తాప్రభ ప్రతినిధి)**చిన్నారుల భవిష్యత్తు కోసం త్రిశక్తి మాత స్వచ్ఛంద సేవ సంస్థ ముందు వరుసలో నిలవడం హర్షించదగిన విషయమని కొనియాడారు రామగుండం నగరపాలక సంస్థ 20వ డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ క్రమంలోనే డివిజన్ పరిధిలోని అంగన్వాడి చిట్టి పొట్టి పాపలకు పెన్నులు, బుక్కులు ఆ సంస్థ ఆధ్వర్యంలో కార్పొరేటర్ చేతుల మీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..... త్రిశక్తి స్వచ్ఛంద సంస్థ గత కొన్ని సంవత్సరాలుగా వందలాది సేవా కార్యక్రమాలు చేస్తూ సేవా సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నదని ప్రశంసించారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరు తరించాలి, జీవించాలి అని సూచించారు. సేవా కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తూడి శ్రావణ్ కుమార్, పవన్, వెంకటేష్, కృష్ణ, రమేష్, శ్రీనివాస్, శ్రీకాంత్, స్వామి, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం నూతన విధానం

- తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి - మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కే సత్యనారాయణ లకు ఘనంగా స్వాగతం పలికిన జర్నలిస్టులు

**సూర్యాపేట,జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** జర్నలిస్టుల సంక్షేమం కోసం త్వరలో నూతన విధానం రూపొందిస్తున్నామని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం ఖమ్మంలో జరుగుతున్న టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర మహాసభలకు వెళుతున్న సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ,






ఐజే యు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ లకు సూర్యాపేట జర్నలిస్టులు పూల బొకేలు, శాలువాలతో సన్మానించి ఘన స్వాగతం పలికిన సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన ఇల్లు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్లు విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం పట్ల తమ సమస్యలు పరిష్కారం అవుతాయని జర్నలిస్టులలో ఒక రకమైన నమ్మకం, విశ్వాసం ఏర్పడ్డాయని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన దగ్గర్నుంచి శాసనసభ వ్యవహారాలు, ఓటు ఆన్ అకౌంట్, తదుపరి లోక్సభ ఎలక్షన్లు వరుసగా రావడంతో పరిపాలనపై దృష్టి కేంద్రీకరించే విషయం కొంత ఆలస్యమైందని తెలిపారు. అయితే రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో చర్చించడం జరిగిందని, మీడియా అకాడమీ చైర్మన్ గా తాను, సమాచార శాఖ మంత్రి శ్రీనివాసరెడ్డి తో చర్చించి జర్నలిస్టుల సంక్షేమ కోసం విధి, విధానాలు రూపొందిస్తే వెంటనే సంతకం చేసి అమలు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో జర్నలిస్టులలో ఈ ప్రభుత్వం పట్ల సానుకూల భావన లు ఏర్పడ్డాయని వెల్లడించారు. హెల్త్ కార్డుల విషయంలో ఏర్పడ్డ సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో 24 వేల అక్రిడిటేషన్లు కలిగి ఉన్నామని వివరించారు. అనర్హులకు అక్రిడిటేషన్లు అందకుండా ఒక క్రీమ్ లైన్ ఏర్పాటు చేస్తామని, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ వచ్చేలా చేస్తామని చెప్పారు. ఇటీవల రంగారెడ్డి జిల్లాలో జరిగిన కుటుంబం ఆత్మహత్య విషయంలో జర్నలిస్టుల బ్లాక్ మెయిల్ కారణంగా జర్నలిస్టుల వృత్తికి మచ్చ ఏర్పడిందని, ఇలాంటి విషయాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనర్హులు అక్రిడిటేషన్ పొందడం వల్ల జర్నలిజం వృత్తి, వ్యక్తిత్వము మసక బారే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెలతో ముగుస్తున్న అక్రిడిటేషన్ల గడువును మరో మూడు నెలలు పెంచి ఈ లోపుగా కొత్త అక్రిడిటేషన్ల విషయంలో మిస్ యూజ్ కాకుండా కసరత్తు ప్రారంభిస్తామని శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ, యూనియన్ హర్యానా, బీహార్ రాష్ట్రాల అధ్యక్షులు, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కోశాధికారి రాజేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బంటు కృష్ణ, ఎలక్ట్రాన్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బత్తుల మల్లికార్జున్, రెబ్బ విజయకుమార్, నాగరాజు,రామకృష్ణ, హరి, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావాలేంటర్లను నియమించాలి..

◆ టివివియస్ రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్



**దంతాలపల్లి జూన్ 18(వార్తా ప్రభ)** ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తో విద్యార్థులకు విద్యానదించడం లో ఇబ్బంది కలుగుతుందని విద్యావాలెంటైర్ల సంఘము రాష్ట్ర కార్యదర్శి పంతం విజయేందర్ అన్నారు దంతాలపల్లి లో ఆయన మంగళవారం మాట్లాడుతూ గతంలో ప్రభుత్వాలు సబిజెక్టుల వారిగ,ఉపాధ్యాయులు లేనిపాఠశాలల్లో దాదాపుగా రాష్ట్ర వ్యాప్తంగా8000 ల మంది విద్యావాలెంటైర్లని పాఠశాలల్లో నియమించి,ప్రభుత్వ పాటశాలలను నడిపిస్తే గత ప్రభుత్వం విద్యావలెంటైర్ వ్యవస్థను ఇవ్వకపోవడం తో విద్యార్థులు చాలా నష్టపోయారూ ఇబ్బంది పడ్డారని అన్నారు,మహబూబాబాద్ జిల్లాలో దాదాపుగా200 లపై చిలుకు విద్యావలెంటైర్ లు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహించి విద్యార్థులకీ సేవలు అందించారు అని తెలియజేసారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సంత్సరంలో జూన్ నుండే ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాల లలో జూన్12 నుండే విద్యావలెంటైర్లను నియామిస్తామని తెలియజేశారని అన్నారు,ఇకనైనా విద్యావలెంటైర్ లను నియమించిప్రభుత్వా పాఠశాలల బలోపేతం చేయాలని కోరారు,నిరుద్యోగులు బి ఈ డి,డీ ఈ డి విద్యార్థులు అనేకమంది ఉన్నారని వారికి కూడా ఉపాధి కల్పించినట్లు ఉంటుందని తెలియజేసారు ఈ సమావేశం లో ఏనుగంటి వెంకన్న,బి వెంకన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కాప్రా,జూన్,18:(వార్తా ప్రభ)**కాప్రా డివిజన్ ఉప్పల్ నియోజకవర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులకు 100 కోట్లు నిధులు కేటాయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, కాప్రా డివిజన్ లో వివిపి గోడౌన్ కృష్ణ నగర్ నుండి సాకేత్ ఆదర్శనగర్ కల్వర్ట్ నుండి ఏకలవ్య నగర్ వరకు రూ.29.46 కోట్లు నిధులు కేటాయించారు. నాచారం పెద్ద చెరువు నుండి ఉప్పల్ నల్ల చెరువు వరకు రూ.22.38 కోట్లు నిధులు కేటాయించారు.రామంతపూర్ చెరువు నుండి ఉస్మానియా యూనివర్సిటీ వరకు రూ.12.61 కోట్లు నిధులను కేటాయించారు.చర్లపల్లి డివిజన్లోని ఈసీ నగర్ నుండి రాంపల్లి చెరువు వరకు రూ.37.07 కోట్లను కేటాయించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిఎనముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేసిన కార్పొరేటర్ స్వర్ణ రాజ్ శివమణి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగ శేషు, తోటకూర శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు



**శేరిలింగంపల్లి,జూన్ 18 (వార్తాప్రభ)**:గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని మధురా నగర్ కాలనీ లో గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దగోని రవేష్ గౌడ్ నివాసంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణమహోత్సవం కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాయి బాబా తో కలిసి పాల్గొని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజు,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్, నారాయణ,గోవింద్,మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత విద్య అందించాలని సంకల్పంతో ట్రూ హెల్పింగ్ హాండ్స్

**హైదరాబాద్,జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**



ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉన్నత విద్య అందించాలని సంకల్పంతో 9వ క్లాస్ చదువుతున్నటువంటి విద్యార్థులు రామ్ చరణ్ మరియు వెన్నలను చదువుకు కావాల్సిన పూర్తి సంవత్సరానికి గాను ఆర్థిక సాయం అందిస్తూ విద్యార్థులకు చెక్కులు ట్రూ హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ మరియు ప్రధాన కార్యదర్శి మేకల కార్తిక్ యాదవ్ చేతుల మీదగా విద్యార్థులకు చెక్కులు అందించడం జరిగింది.

# నూతన కలెక్టర్ కుమార్ దిలీప్గారికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్




**మంచిర్యాల,జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** నూతనంగా వచ్చిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ హార్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ జాడి రాజు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను కలిసిన వలిగొండ గులాబీ లీడర్..



**వలిగొండజూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి )**తెలంగాణ తొలి మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను సోమవారం ఆయన గజ్వేల్ ఫామ్ హౌస్ లో కలిసిన వలిగొండ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోలెపాక సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**హుస్నాబాద్ జూన్ 18 (వార్తా ప్రభ)** హుస్నాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో అప్పుల బాధతో చెన్నూరు సమ్మయ్య అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. హుస్నాబాద్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన మృతుడు సమ్మయ్యకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పెద్ద కూతురికి పెళ్లి చేయగా, మరో కుమార్తెకు, కుమారుడికి ఇద్దరికీ రే చీకటి ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. ఘటనా స్థలంలో మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి.

## వనిత ఇంటికి ఘనత



ఇంటి దీపం మగువ
గుబాళించే కలువ
సృష్టికి ఆధారం
ఉండాలోయి! ఎగువ
ఇంటికందం వనిత
తెచ్చిపెట్టును ఘనత
ఇంటిల్లిపాదికిల
పంచిపెట్టును మమత
సదనంలోన మహిళ
ఉంటేనే కళకళ
లేకుంటే అచ్చోట
పోవునోయి వెలవెల
స్త్రీ మూర్తులను మనము
గౌరవించుట ఘనము
చేయునామె జగతిని
చక్కని పూలవనము

**-గద్వాల సోమన్న**
9966414580

# ఎడిటోరియల్

## చంద్రబాబు సర్ ప్రైజ్ లతో పవన్ ఉక్కిరిబిక్కిరి

కుదురుతుందా? లేదా? వర్కువుట్ అయినా ఎంత కాలం? చంద్రబాబును పవన్ ఎంతవరకు భరిస్తాడు? బాబుకు బాగా అలవాటైన యూజ్ అండ్ త్రో తీరుకు పవన్ తాజా బాధితుడు.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే విమర్శలు చంద్రబాబును ఉద్దేంచి విమర్శల విషాన్ని వెదజల్లుతున్నారు చంద్రబాబు రాజకీయ ప్రత్యర్థులు. అయితే.. వీటికి నోటితో కాకుండా చేతలతో సమాధానం ఇస్తున్న టీడీపీ అధినేత తీరు చివరకు జనసేనాని పవన్ కల్యాణ్ ను సైతం ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరి చేస్తుందన్న మాట ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. చంద్రబాబు మీద పూర్తిస్థాయి నమ్మకం పవన్ కల్యాణ్ కు ఉన్నప్పటికీ.. ఆయన వ్యవహరిస్తున్న తీరు తాను ఎంత మాత్రం ఊహించలేదన్న మాట తన సన్నిహితులతో పవన్ అన్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికలకు ముందు సీట్ల సర్దుబాటు మొదలు అధికారంలోకి వచ్చినంత వరకు చంద్రబాబు – పవన్ మధ్య కించిత్ భేదాభిప్రాయాలకు చోటు లేకుండా ఇద్దరు వ్యవహరిస్తున్నారు. అసెంబ్లీ సీట్ల కేటాయింపులోనూ తన వర్గం నుంచి ఒత్తిడి ఎక్కువ ఉన్నప్పటికీ.. వాస్తవిక ధోరణిని మిస్ కాకుండా తన బలానికి తగ్గట్లు సీట్లు అడగటం బాబును ఎక్కడో టచ్ చేసిందంటున్నారు. అంతేకాదు.. బీజేపీతో పొత్తు కుదిర్చే మిషన్ లో సీట్ల కేటాయింపు ఇష్యూ వస్తే.. కూటమి కోసం తనకు కేటాయించిన సీట్లను సైతం త్యాగం చేయటం.. ఎలాంటి ప్రయోజనాన్ని ఆశించకుండా పవన్ వ్యవహరిస్తున్న తీరు అప్పట్లో చంద్రబాబును సర్ ప్రైజ్ చేసినట్లుగా చెబుతారు. కట్ చేస్తే.. ఇప్పుడు తన తీరుతో చంద్రబాబు పే బ్యాక్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. ఎన్నికల్లో సంచలన విజయాన్ని నమోదు చేసినప్పటికీ.. తన రాజకీయ చరిత్రలో తానెప్పుడూ చూడని ఎన్నికల విజయాన్ని సొంతం చేసుకున్న చంద్రబాబు.. ఇదంతా తన ఒక్కడి క్రెడిట్ కాదన్న విషయాన్ని నిద్రలో కూడా మర్చిపోలేదంటున్నారు. అన్నింటికి మించి తనను జైల్లో ఉంచిన వేళ.. అందరూ దూరంగా ఉండి.. దగ్గరకు రావటానికి భయపడుతున్న వేళ.. పవన్ ముందుకు వచ్చిన వైనం.. ఆ సందర్భంగా ప్రదర్శించిన తెగువ చంద్రబాబును పూర్తిగా మార్చేసిందంటున్నారు. ఈ మార్పు ఇప్పుడు కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. అందుకే గతంలో మరే మిత్రుడి విషయంలోనూ ప్రదర్శించని ప్రేమాభిమానాన్ని పవన్ మీద కురిపిస్తున్నట్లుగా చెబుతున్నారు. మంత్రివర్గంలో ఇష్టమొచ్చిన శాఖల్ని.. మంత్రి పదవుల్ని తీసుకోవాలన్న చంద్రబాబు రిక్వెస్టును సున్నితంగా రిజెక్టు చేస్తూ.. మీ ఇష్టమన్న మాటతో పాటు.. తనకు కావాల్సిన శాఖల విషయంలో పవన్ వ్యవహరించిన తీరు చంద్రబాబును ఆశ్చర్యానికి గురి చేసినట్లు చెబుతున్నారు. పవన్ లోని కొత్త తరం నాయకుడ్ని చూసిన చంద్రబాబు ఫిదా అయ్యారని చెబుతున్నారు. మిత్రధర్మాన్ని మిస్ కాకుండా.. ప్రతి అంశంలోనూ జనసేనకు వాటా ఇవ్వాలన్నట్లుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నట్లు చెబుతున్నారు. ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత సవాలచ్చ అంశాలు తెర మీదకు వస్తాయి. ఇలాంటి వేళలో.. మిత్రుడిగా షేరింగ్ ఇవ్వాల్సిన పదవుల విషయంలో సొంత పార్టీలో ఎంత పోటీ ఉన్నా.. ఫిఫ్టీ – ఫిఫ్టీ దామాషాలో నామినేటెడ్ పోస్టులు కేటాయింపునకు చంద్రబాబు డిసైడ్ కావటమే కాదు.. అదే తీరును ప్రదర్శిస్తూ జనసేనానికి స్వీట్ షాకులు ఇస్తున్నట్లుగా చెబుతున్నారు. పాలనా పరమైన అంశాల్లో పవన్ కు పెద్దగా అవగాహన లేనప్పటికీ.. కీలకమైన నామినేటెడ్ పోస్టులు.. వాటి ప్రాధాన్యత గురించి వివరిస్తూ.. నీ పార్టీ తరఫు వారికి కేటాయించండన్న రిక్వెస్టులు బాబు నుంచి వరుస పెట్టి వస్తున్నట్లుగా చెబుతున్నారు. సాధారణంగా కూటమి పాలనలో ప్రతిది కాకుండా చాలా వరకు అడిగితే కానీ ఇవ్వన్నట్లుగా వ్యవహారశైలి ఉంటుంది. అది కూడా బలానికి తగినట్లుగా దామాషా ఉంటుంది. అందుకు భిన్నంగా బాబు తీరు ఉంటుందని చెబుతున్నారు. నామినేటెడ్ పదవులు.. కీలక ఎంపికల విషయంలో ఫిఫ్టీ – ఫిఫ్టీగా చంద్రబాబు డిసైడ్ చేయటమే కాదు.. మీ తరఫు ఎంపికలను చెప్పాలంటూ పవన్ కు సూచనలు వెళుతున్నట్లుగా తెలుస్తోంది. ఇలాంటి తీరును చంద్రబాబు నుంచి పవన్ ఏ మాత్రం ఊహించలేదని.. చంద్రబాబు తీరుతో ఫుల్ హ్యాపీగా ఉన్న జనసేనాని కారణంగా రోజులు గడిచే కొద్దీ ఇద్దరి మధ్య బంధం అంతకంతకూ బలపడుతోందన్న మాట వినిపిస్తోంది. ఇందుకు తగ్గట్లే.. రెండు పార్టీల నేతలు.. కార్యకర్తలు.. అభిమానులు.. సానుభూతిపరుల మధ్య కూడా అనుబంధం అంతకంతకూ పెరుగుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 70 మంది వ్యక్తులుకు జరిమానా విధించిన న్యాయస్థానం వారు

**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్ జిల్లా పోలీసు కమిషనర్ పి. హెచ్.డి. రామకృష్ణ అదేశాల మేరకు నగరంలో వివిధ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో మంగళవారం 4వ మరియు 5వ ట్రాఫిక్ పోలీసు వారు మొత్తం70 కేసులలో మద్యం సేవించి వాహనములు నడిపే చోదకులను సంబంధిత ఆరవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్ట్ లో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి జి.లెనిన్ బాబు 14 మంది వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.15,000/- చొప్పున మరియు మిగిలిన 56 మందికి ఒక్కొక్కరికి రూ.10,000/- చొప్పున జరిమానా విధించారు. ప్రతి రోజు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించి పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. కాబట్టి వాహన చోదకులు ట్రాఫిక్ నియమ నిబంధనలు, మోటార్ వాహన చట్టాలను పాటిస్తూ సురక్షితంగా ప్రయాణం చేయాలని పోలీస్ కమిషనర్ పి. హెచ్.డి. రామకృష్ణ నగర ప్రజలను హెచ్చరించారు.

## అనుమంచిపల్లిలో ఆలయ ధ్వజ స్తంభంపై పిడుగుపాటు



**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తప్రభ)** మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఉరుములు,మెరుపులతో కూడిన గాలివాన భీభత్సం సృష్టించింది. అదే సమయంలో రామాలయ ఆవరణలోని ధ్వజస్థంభంపై పిడుగుపడింది. దీనివల్ల ధ్వజస్థంభం అడుగు భాగం పగిలిపోయింది. అక్కడే ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం కూడా స్వల్పంగా దెబ్బతింది. రాత్రి 7 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. ఆ సమయంలో ఆలయంలో ఉన్న నలుగురు యువకులు కళ్లెదురుగా పిడుగు పడడంతో స్పృహ తప్పి పడిపోయారు. కాసేపటి తర్వాత తేరుకొని ఇళ్లకు వెళ్లిపోయారు. పిడుగుపాటుతో దెబ్బ తిన్న ఆలయంలో వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆ గ్రామ యువత కోరుతున్నారు.

## బస్సులో మరిచిపోయిన పర్సు అందజేత



**ఇబ్రహీంపట్నం, జూన్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఆర్టీసీ బస్సులో ప్రయాణికురాలు మరిచిపోయిన పర్సును ఇబ్రహీంపట్నం డిపో అధికారులు మంగళవారం తిరిగి అందజేశారు. ఈ నెల 15న రాజమండ్రి నుంచి విజయవాడకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన ఎస్.వెంకట లక్ష్మి తన పర్సు మరిచిపోయి దిగిపోయారు. విషయం తెలుసుకుని ఈ నెల 17న డిపో మేనేజర్ ను సంప్రదించారు. పర్సులో ఉన్న రూ.26,120లు, బ్యాంకు కార్డులు, ప్రామిశరి నోట్లు, గుర్తింపు కార్డులను డిపో మేనేజర్ సుబ్రహ్మణ్యం అందజేశారు. ఈ సందర్భంగా వెంకట లక్ష్మీ హర్షం వ్యక్తం చేస్తూ డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బస్సు కండక్టర్ కె.వై.కొండలును డీఎం అభినందించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్ చార్జి ఎస్.శ్రీదేవి పాల్గొన్నారు.

# చిన్నాపురం రైతులకు న్యాయస్థానం ద్వారా 12 లక్షల చెల్లింపు!!!

### సుప్రీంకోర్టు కూడా రైతులకు అనుకూలం!!!




**మచిలీపట్నం జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వి.దేవిసాయి శ్రీవాణి మంగళవారం ఒక్కరోజులో 20కేసులు పరిష్కరించి చిన్నాపురం రైతులు కి 12 లక్షలు గోల్డ్ రుణామాఫీ నష్టపరిహారం అందచేసినారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నియోజకవర్గంలో చిన్నాపురం కృష్ణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ తమను మోసం చేసిందని చిన్నాపురం పరిసరగ్రామ ప్రాంత రైతులు నాలుగు సంవత్సరాల క్రితం కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకాదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ లో వివిధ కేసులు దాఖలు చేశారు. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన తమకు రుణమాఫీ వర్తించకుండా చిన్నాపురం బ్రాంచ్ లో తమని ఇబ్బందులకు గురి చేశారని రైతులు పేర్కొన్నారు. కేసులు విచారించిన పర్మనెంట్ లోకదాలత్ రైతులు కిఅనుకూలంగా తీర్పులుచెప్పింది. బ్యాంకు అధికారులు ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు .రాష్ట్ర హైకోర్టులో కూడా రైతులు కిఅనుకూలంగా తీర్పులు వచ్చాయి. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్ళింది .సుప్రీంకోర్టులో కేసును స్వీకరించలేదు కింద కోర్ట్ తీర్పు ప్రకారం రైతులకు గోల్డ్ రుణమాఫీ చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయినా అధికారులు లో చలనం రాలేదు. రైతుల తరఫున సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మొదటి నుండి కేసులు వాదిస్తూ సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయకపోవడంతో బ్యాంకు ఫర్నిచర్ ను జప్తు చేయడానికి మచిలీపట్నం ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎగ్జిక్యూషన్ పిటిషన్లు దాఖలు చేశారు .చిన్నాపురం బ్రాంచ్ లో ఫర్నిచర్ ను కోర్టు జప్తు చేసింది .అప్పుడు బ్యాంకు అధికారుల్లో కదలిక వచ్చింది .మంగళవారం చిన్నాపురం చెందిన దాలిపత్తి అన్నపూర్ణకు 78,000 బండారులంక కొండలరావుకు 48,500 జంపాన నాగమల్లేశ్వరరావు 30000 బొమ్మసాని వెంకటేశ్వర కు 58 వేల రూపాయలు ,బండారు. లంక గోపాలరావు 79000 గొర్రె నాగేశ్వరావుకు 59000 కేసన వెంకట శ్రీనివాసరావుకు 72000 కాగిత ధనలక్ష్మికి 1,18,000 దేవరపల్లి సత్యనారాయణకు 81000 గోవా తాటి శేఖర్ కు 24000 దోవారి వెంకటేశ్వరావుకు 1,52,000 కాట్రగడ్డనాగేశ్వరావు 40 000 చలమలశెట్టివెంకటరమణ కు 36,375 గోరిపర్తి కనకచింతయ్యకు 41,500 బండి పాలాద్రిరావు కు 31,000 జన్నునాగేశ్వరావుకు 21000, చిగురుపల్లి బాలస్వామికి 58,500,మోర్లగోపమ్మకు 47,500 పామర్తి రామకృష్ణకు 78,000 కుంచనపల్లి మార్కుకు 16,000 సొంటి సాంబశివరావుకు 54000 బ్యాంక్ అధికారులు ద్వారా న్యాయస్థానం మంగళవారం బహిరంగ కోర్టులో రైతులకు నేరుగా అందజేశారు. తమకు న్యాయం జరిగినందుకు చిన్నాపురం రైతులు హర్షమ్ వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడ్వకేట్ లంకిశెట్టిబాలాజీ మాట్లాడుతూ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రైతులు గత ఐదు సంవత్సరాలుగా మానసిక వేదన కి గురయ్యారని,చట్టం ప్రకారం రైతులు అర్హులైన అధికారులు అలసత్వంతో రైతులు నష్టపోయిన అంతిమంగా న్యాయస్థానం ద్వారా న్యాయం పొందారని బాలాజీ అన్నారు .తమకున్యాయం చేసినందుకు రైతులందరూ న్యాయవాది బాలాజీని అభినందించారు,

# రబి సీజన్ వస్తోంది.....గుర్రపు డెక్కాకు రైతుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది

### పంటకాలువల్లో తిష్ట వేస్తున్న గుర్రపు డెక్కాకు



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏరువాక సాగే సమయం ఆసన్నమైంది రైతులు రబి పంటల సాగుకు సిద్ధమౌతోన్న తరుణంలో గుర్రపు డెక్కాకు రైతుల్లో గుబులు పుట్టిస్తోంది. నీటిపారుదల శాఖ అదికారులు ముందుగా రంగంలో దిగాల్సిన సమయం ఆసన్నమైంది. పంటకాలువల్లో ఈ గుర్రపు డెక్కాకు తిష్ట వేయడంతో కాలువల్లో ఆఖరి పంటభూమి వరకూ అందాల్సిన సాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. అందుకే నీటిపారుదల శాఖ అధికారులు సత్వరమే మేల్కొని పంట కాలువల్లో పేరుకుపోయిన ఈ గుర్రపు డెక్కాకుని తొలిగించాలని రైతులు కోరుతున్నారు. ఆరేళ్ళ క్రితం ప్రకాశం బ్యారేజీ రిజర్వాయర్ లో సుమారు 2 లక్షల 50 వేల చదరపు మీటర్లు విస్తీర్ణంలో గుర్రపు డెక్కాకు అల్లుకు పోయింది. నీటిపారుదల శాఖ అధికారులు సకాలంలో స్పందించలేదు. దాంతో నదిలో ఫంట్లు, క్రేన్ తో లక్షలాది రూపాయలు వెచ్చించి నదిలో తిష్ట వేసిన గుర్రపు డెక్కాకు తీయ్యాల్సి వచ్చింది. ఇలా ప్రజా ధనం వృథా కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



నేడు పంట కాలువల్లో తిష్ట వేస్తున్న గుర్రపు డెక్కాకు సకాలంలో తొలిగించి సాగునీటి సరఫరాకు అంతరాయం కలుగకుండా తగినంత చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికే పంటకాలువల్లో పరివాహక ప్రాంతాల్లో ప్రజలు చెత్తా చెదారం, వాడి పారేసిన ప్లాస్టిక్ వ్యర్థాలతో కాలువలు మురుగు కాలువలను మర్పిస్తున్నాయి. నగర వాసులు ఎలాంటి అవగాహన లేకుండా ఇళ్లల్లో వాడిన వ్యర్థాలు పంట కాలువల్లో పారేస్తున్నారు. దానికి తోడు ఇప్పుడు అత్యంత వేగంగా విస్తరిస్తోన్న ఈ గుర్రపు డెక్కాకు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోందని అందుకే నీటిపారుదల శాఖ అధికారులు త్వరగా స్పందించాలని రైతులు కోరుతున్నారు.

# నియోజకవర్గ సంక్షేమం- అభివృద్ధికి కృషి

◆ జూపూడి లో విజయోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**ఇబ్రహీంపట్నం జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):-**మండలం జూపూడి గ్రామంలో కూటమి విజయోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో భారీగా అన్నదానం నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తమ అభిమాన ఎమ్మెల్యేలు జోడెడ్ల బండిపై ఊరేగింపు నిర్వహించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజవర్గ ప్రజల ఆదరాభిమానాలు మరువలేనన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు మైలవరం నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని వెల్లడించారు. మండల పార్టీ ప్రెసిడెంట్ రామినేని రాజా ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు, బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# అంగన్ వాడీ పిలుస్తోంది

### బడిబాట కార్యక్రమం నిర్వహణ

**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలోని అజిత్‌సింగ్ నగర్‌లో మంగళవారం అంగన్వాడీ పిలుస్తోంది.. బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వి.విజయ ఓ ప్రకటనలో తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ, చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ర్యాలీ నిర్వహించామన్నారు. అంగన్వాడీ కేంద్రంలో అయిదేళ్లు నిండి, పూర్వ ప్రాథమిక విద్య పూర్తయిన పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని కూడా నిర్వహించి, పిల్లలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 59వ డివిజన్ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## మంత్రి గొట్టిపాటి రవికుమార్ కి శుభాకాంక్షలు తెలిపిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన గొట్టిపాటి రవికుమార్ ని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం గురునానక్ కాలనీలో గల నోవాటెల్ హెూటల్ లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాముతో కలిసి వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ శాఖలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి, రాష్ట్రాభివృద్ధికి దోహదపడాలని కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు.



## సర్వజన ఆస్పత్రి అధికారులకు వినతి పత్రం!!!

### రోగులకు మెరుగైన సేవలు బీసీ సంఘం!!!



**మచిలీపట్నం జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం మంగళవారం స్థానిక సర్వజన ఆస్పత్రి అధికారులను సూపరింటెండెంట్ రమేష్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఆర్. ఎం. ఓ నిరంజన్ కుమార్ లకు ఆస్పత్రిలో ఉన్న వివిధ సమస్యల పైన కృష్ణా జిల్లా బీ.సీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆస్పత్రిలో ఎండోస్కోపీ సదుపాయమును అందుబాటులోకి తేవాలని కోరారు.. అలాగే డెలివరీ వార్డులో ఏ.సీలు, ఫ్యాన్లు పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించమన్నారు. 108 లో పేషెంట్ ని తీసుకు రాగానే రోగిని ఆస్పత్రిలోకి తీసుకెళ్లడానికి గాను ఎం.ఎన్.ఓ ను ఏర్పాటు చేయాలని కోరమన్నారు. రోగులకు ఖచ్చితమైన ల్యాబ్ రిపోర్టులు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జోగి శివ,బెల్లంకొండ రవి, ధనికొండ చిన్ని, ఎం. గోపి ప్రసాద్, ఎం. పవన్ తదితర బీ సీ నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, మంత్రిని కలిసిన కృష్ణా జిల్లా ఎస్పీ!!!



**మచిలీపట్నం జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటిసారిగా సచివాలయం కు వచ్చిన కొణిదల పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కృష్ణా జిల్లా ఎస్పీ అద్నాన్ నాయుమ్ అస్మి. గన్నవరం విమానాశ్రయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి పవన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్ర హెూం మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన వంగలపూడి అనిత ను కూడా ఎస్పీ హెూం మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వక కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోరాటాలతోనే దిగివచ్చిన వీటిపిఎస్

◆ సి ఎస్ ఆర్ ఫండ్స్ లో తుమ్మలపాలెం కెనాల్ వంతెన నిర్మాణానికి 1.50 కోట్లు కేటాయించాలి ◆ ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి తేజ



**ఇబ్రహీంపట్నం జూన్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):-** ఎట్టకేలకు ఐదు సంవత్సరాల తర్వాత రావలసిన 24 కోట్ల సిఎస్ఆర్ నిధులలో నాలుగు కోట్ల రూపాయలు మొదటి విడత నిధులు ప్రభుత్వం విడుదల చేసింది. అలాగే 30 లక్షల రూపాయలు కాలుష్య ప్రభావిత ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమానికి కేటాయించారు. వీటిపిఎస్ కాలుష్య నివారణ చర్యల కోసం గత ఐదు సంవత్సరాలుగా పోరాటాలు చేసినందుకు ఈరోజు కొంత ప్రతిఫలం దక్కిందని జనసేన నాయకులు పోలిశెట్టి తేజ సంతోషం వ్యక్తం చేశారు. నిధులు వీలైనంత త్వరగా సద్వినియోగం చేసుకొని వెంటనే కాలుష్యం నివారణ చర్యలు చేపట్టాలని, మిగిలిన 20 కోట్ల నిధులను కూడా విడుదల చేసే ప్రయత్నం చేయాలని పోలిశెట్టి తేజ కోరారు. తుమ్మలపాలెం గ్రామానికి 1.50 కోట్ల రూపాయలు కెనాల్ వంతెన నిర్మాణానికి కేటాయించాలని కోరారు. బూడిద లోడింగ్ విషయంలో కూడా స్థానికులకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాలుష్య నియత్రన పోరాట సమితి సభ్యులకు ప్రత్యేక ధన్యవాధాలు తెలుపుకున్నారు. ఈ విజయం పోరాటం చేసిన ప్రతి ఒక్కరికి అంకితమని తెలిపారు.

# మూతపడుతున్న ఏటీఎం సెంటర్లు

## కస్టమర్లకు చుక్కలు చూపిస్తున్న బ్యాంకులు




**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తప్రభ)** పట్టణంలోనూ నియోజకవర్గంలోనూ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం మూలంగా 80 శాతం ఏటీఎంలు మూతబడుతున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఇండియా నిబంధనల ప్రకారం 24/7 అన్ని ఏటీఎంలు పనిచేయాలి. ప్రతి ఏటీఎంకు ఒక సెక్యూరిటీ గార్డ్ కాపలా ఉండాలి. అందుకు విరుద్ధంగా బ్యాంకు సమయం ముగిసిన తర్వాత కొన్ని ఏటీఎంలకు షట్టర్లు వేస్తున్నారు. మరికొన్ని ఏటీఎం సెంటర్లలో రెండు మూడు ఏటీఎంలో ఉన్నప్పటికీ . విగ్రహపుష్టి నైవేద్యనష్టి లా ఒకటి పనిచేయదు. నిర్వహణ లోపంతో కొన్ని ఏటీఎంలో మెయిన్ డోర్లు ఊడిపోయాయి. మరికొన్ని ఏటీఎంలో ఏసీలు పనిచేయడం లేదు. ఇంకా క్యాష్ డిపాజిట్ల మిషన్ల పరిస్థితి చెప్పాల్సిన అవసరం లేదు. బ్యాంకు సమయం ముగిసిన తర్వాత తమ డబ్బులు డ్రా చేసుకోవాలనుకునే కస్టమర్లకు చుక్కలే. పోనీ బ్యాంకు సమయంలో డబ్బులు డ్రా చేసుకుందాం అనుకుంటే వినియోగదారుల పట్ల బ్యాంకు సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కొన్ని బ్యాంకుల మేనేజర్లు అయితే కస్టమర్లను అంటరాని వారిగా చూస్తూ. తన ఇంట్లో డబ్బు ఏదో ఉచితం గా పంచుతున్నట్లు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు. బ్యాంకు పై అధికారులు నియోజకవర్గంలోనూ పట్టణంలోనూ బ్యాంకు కార్యకలాపాలపై దృష్టి సారించి. అన్ని ఏటీఎం సెంటర్లు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1 లక్ష విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై ఆలయము నందు ప్రతిరోజూ జరుగు నిత్య అన్నదానము పథకంనకు శివాజీపాలెం, విశాఖపట్నం కు చెందిన సాధనాల హిమవర్షిణి మరియు కుటుంబసభ్యులు రూ. 1,00,000/-లను దేవస్థానం నందు జరుగు అన్నదానం నిమిత్తం విరాళముగా ఆలయ అధికారులను కలిసి దేవస్థానంనకు అందజేశారు. దాత కుటుంబంనకు ఆలయ అధికారులు అమ్మవారి దర్శనము కల్పించగా, వేదపండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

# జగ్గయ్యపేట లో గాలి వాన బీభత్సం





**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తప్రభ)**పట్టణ పరిసర గ్రామాలలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు, ఈదురు గాలులకునేలకొరిగిన 13 విద్యుత్ స్తంభాలు.నేల కూలిన వృక్షాలతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. జగ్గయ్యపేట, బలుసుపాడు రోడ్డులలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలిగింది. రేయింబవళ్లులు శ్రమించి ట్రాన్స్కో సిబ్బంది ప్రత్యామ్నా యంగా విద్యుత్ సరఫరా చేసారు.నేల బురదమయం కావడంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు ఆటంకం కలుగుతుందని.మరో రెండు రోజులు సహాయక చర్యలు కొనసాగే అవకాశం ఉందని.విద్యుత్ సరఫరాకు ఆటంకం కలక్కుండా చర్యలు తీసుకుంటు న్నామని ట్రాన్స్ కో ఏఇ కృష్ణారెడ్డి వెల్లడి చేసారు.వర్షం వల్ల 10 లక్షల వరకు ట్రాన్స్కోకు నష్టం వాటిల్లిందని అంచనా.

# కనిగిరి ప్రాంత ప్రజల కల త్వరలోనే సాకారం

◆ డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి జూన్ 18 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంగళవారం కనిగిరి మండలం కలగట్ల నుండి వెళ్లే రైల్వే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైల్వే ప్లాట్ ఫార్మ్ పనులను పరిశీలించి అధికారులను నిర్మాణ పనులను గురించి వివరాలు అడిగి సేకరించారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. ఎప్పటినుండో కనిగిరి నియోజకవర్గ ప్రాంత ప్రజలు కలలుగంటున్న నడికుడి, శ్రీకాళహస్తి రైల్వే లైన్ త్వరలోనే పనులు పూర్తి చేసుకొని కనిగిరి ప్రాంత ప్రజల కల సాకారం అవుతుందని డాక్టర్ ఉగ్ర నర్సింహారెడ్డి ఆకాంక్షించారు. కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు తమ్మనేని శ్రీనివాసులు రెడ్డి, రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, షేక్ జంషీర్, షేక్ షరీఫ్, గుడిపాటి ఖాదర్ తదితర టిడిపి నాయకులు ఆయన వెంట ఉన్నారు.

# త్వరలో సీఎం దృష్టికి జర్నలిస్టుల సమస్యలు

◆ ఏపీయూడబ్ల్యూజే నేతలు సుబ్బారావు, జనార్ధన్

◆ విజయవాడ యూనిట్ కార్యదర్శిగా దారం వెంకటేశ్వరరావు ఎన్నిక





**విజయవాడ, జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని త్వరలో కల్సి జర్నలిస్టుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి.సుబ్బారావు, ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్ తెలిపారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన యూనియన్, ప్రెస్‌క్లబ్ సంయుక్త కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు అనేకం పెండిరగ్‌లో ఉన్నాయన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో గతంలో అమలు జరిగే కార్యక్రమాలు కూడా నిల్చిపోయాయన్నారు. ప్రమాద బీమా, మెడిక్లెయిమ్, హౌసింగ్ స్కీం, వృత్తిపరమైన కమిటీల పునరుద్ధరణ, జర్నలిస్టుల సంక్షేమ నిధి, అక్రిడిటేషన్ తదితర అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. ఎన్నికల సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను అన్ని రాజకీయపార్టీలు తమ మేనిఫెస్టోల్లో పొందుపర్చాలని కోరుతూ ఆయా పార్టీల అధినేతలను కల్సి వినతిపత్రాలు సమర్పించామని గుర్తు చేశారు. అయితే వైసీపీ, తెలుగుదేశం పార్టీలు జర్నలిస్టుల నివేశనస్థలాలకు సంబంధించిన అంశాన్ని మాత్రమే మేనిఫెస్టోల్లో పేర్కొన్నాయన్నారు. వీటితో పాటు మిగిలిన సమస్యలను కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. విజయవాడ యూనిట్ అధ్యక్షులు చావా రవి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్, కార్యదర్శి దాసరి నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, సామ్నా రాష్ట్ర ప్రధానకార్యదర్శి సీహెచ్.రమణారెడ్డి, ఫొటో గ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు విజయభాస్కర్, ఐజేయూ కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో విజయవాడ యూనిట్ కార్యదర్శిగా దారం వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ

◆ మూలపాడు హైస్కూలులో అందజేసిన ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్




**ఇబ్రహీంపట్నం జూన్ 18(వార్తా ప్రభ ప్రతినిధి):-** మండల పరిధిలోని మూలపాడు గ్రామ హైస్కూలు విద్యార్థులకు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్టూడెంట్ కిట్స్ ను మంగళవారం అందజేశారు.విద్యాశాఖ అందజేస్తున్న కిట్లలో అన్ని సబ్జెక్టులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలతోపాటు, టోఫెల్ వర్కుబుక్, ఫ్యూచర్ స్కిల్స్ సబ్జెక్ట్ పుస్తకంతో పాటు 3 జతల యూనిఫాం క్లాత్, స్కూల్ బ్యాగ్, బెల్ట్, ఆక్స్ఫర్డ్ నిఘంటువు ఉంటుంది. 6 నుంచి 10 తరగతులకు నోట్బుక్స్ అందజేశారు.పదోతరగతి సోషల్ స్టడీస్ పుస్తకాలను సి.బి.ఎస్.ఈ బోధనా విధానంలో.. జాగ్రఫీ, ఎకనామిక్స్, చరిత్ర, డెమోక్రటిక్ పాలిటిక్స్ సబ్జెక్టులుగా ఎన్.సి.ఈ.ఆర్.టి సిలబస్ను ముద్రించి అందజేశారు. ఫిజికల్ సైన్స్ పుస్తకాలను ఆర్ట్ పేపర్పై ముద్రించారు. ఈ తరహా ముద్రణ చేపట్టడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.ఈ విద్యా సంవత్సరం నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఎన్డీఏ మహాకూటమి ప్రభుత్వం 'ఫ్యూచర్ స్కిల్స్' కోర్సును అందుబాటులోకి తెచ్చిందని విద్యార్థులు దీన్ని సద్వినియోగం చేసుకుని అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ ఆకాంక్షించారు. హైస్కూలు ఉపాధ్యాయులు, స్థానిక టీడీపీ నాయకులు, ఎన్డీఏ మహాకూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# నేను బడికి పోతా.పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కామినేని.

విద్యార్థులు ప్రభుత్వ పథకాలు ఉపయోగించుకోవాలి. ఎమ్మెల్యే




**కైకలూరు జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం,కైకలూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను పంపిణి చేసిన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ,విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుంటూ, చదువు చెప్పిన గురువులకు,చదివిన పాఠశాల కు మంచి పేరు తేవాలని అలాగే మంచి నడవడికతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కామినేని పాఠశాల ఆవరణలో మొక్క నాటి బాల బాలికలకు చదువు పై చైతన్యం కలిగించేందుకు నేను బడికి పోతా. పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, జిల్లా విద్యా శాఖ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమేజాన్ ఫ్రెష్ సేవలు విస్తరణ

**రాజమండ్రి: జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)**పండ్లు, కూరగాయులు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్‌హౌ అమేజాన్ ఫ్రెష్ 130 కి పైగా నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా ప్రకటించింది. అమేజాన్ ఫ్రెషన్ ఇన్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీ రామ్ మాట్లాడుతూ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారన్నారు. '4-స్టెప్ నాణ్యతా తనిఖీ' ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారన్నారు. అంబాలా, ఔరంగాబాద్, హొషియార్ పూర్, ధార్వాడ్, ఉనా, సూరి వంటి 130 కి పైగా నగరాల్లో ఈ సేవలు అందిస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి వెల్లడించారు. ఇతరులు తమ వారపు/ నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడుహౌ అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ బ్యాంక్ భాగస్వాముల నుండి ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారన్నారు. అమేజాన్ ఫ్రెష్ భారతదేశంలో కిరాణా షాపింగ్ ను పునః రూపుదిద్దుతోందన్నారు. భారతదేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి మరియు నిత్యావసరాలు తెస్తాం అన్నారు. కస్టమర్స్ కు సేవలు అందించడానికి విస్తరణ దృష్టి కేంద్రీకరణలు తమ నిబద్ధతను ప్రదర్శిస్తాయనీ, తాజా ఉత్పత్తి నాణ్యతా ఉత్పత్తులపై. మరియు నిత్యావసరాల కోసం ఉత్తమమైన ఆన్ లైన్ షాపింగ్ అనుభవాన్ని వారికి అందిస్తామన్నారు. ఇంకా, కస్టమర్స్ క్యాష్ బాక్, ఆఫర్స్, బ్యాంక్ డిస్కౌంట్స్ నుండి ప్రయోజనాలు పొందవచ్చునని చెప్పారు.

# గోవధ నిషేధ చట్టంను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోండి



**కృత్తివెన్ను జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** ఈనెల 17వ తేదీన బక్రీద్ పండుగ సందర్భంగా పెడన పట్టణంలో కొందరు ముస్లింలు గోవధ నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తూ గోవులను సంహరించేందుకు సిద్ధపడ్డారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో పలువురు అధికారులు గోవధ చట్టంపై అవగాహన కల్పించినప్పటికీ, అధికారుల హెచ్చరికలను ఏమాత్రం లెక్క చేయక, పెడనలో గోవులను సంహరించిన సంఘటనకు దిగ్భ్రాంతులైన వీ హెచ్ పి బా జరంగధల్ శివశక్తి సంఘాల కార్యకర్తలు సంయుక్తంగా మండల తహసిల్దార్ వారికి గోవులను సంహరించిన సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాల్సిందిగా అర్జీ సమర్పించడం జరిగింది. ముస్లిం మత పెద్దలు కొనుగోలు చేసిన ఆవుల వివరాలను, ఆవులను అమ్మినటువంటి రైతుల, మరియు మధ్యవర్తుల వివరాలను సేకరించి సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కృత్తివెన్ను మండల తాసిల్దార్ సుందర్ సింగ్ ను కృత్తివెన్ను మండల వి హెచ్ పి బాజరంగధల్ మరియు శివశక్తి సంఘాల కార్యకర్తలు కోరారు . గోవద నిషేధ చట్టాన్ని ధిక్కరించిన ప్రతి ఒక్కరిని అందుకు సహకరించిన సదరు వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల తహసిల్దార్ సుందర్ సింగ్ చట్ట ఉల్లంఘనకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై తప్పక చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# విద్యార్థులు చదివిన పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.

◆ స్కూల్ కిట్లు పంపిణీ లోఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.





**ముదినేపల్లి జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం,ముదినేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను పంపిణి చేసిన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ,విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుంటూ చదువు చెప్పిన గురువులకు చదివిన పాఠశాల కు మంచి పేరు తేవాలని అలాగే మంచి నడవడికతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే కామినేని పాఠశాల ఆవరణలో మొక్క నాటి బాల బాలికలకు చదువు పై చైతన్యం కలిగించేందుకు నేను బడికి పోతా. పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, జిల్లా విద్యా శాఖ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ ను అభినందనలు



**అమలాపురం జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను రామచంద్రాపురంలో గల కార్యాలయంలో అమలాపురం పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కుడుపూడి అశోక్ కలిసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా న్యాయవాదులకు అన్ని విధాలా అండగా నిలవాలి కోరారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కొల్లు రవీంద్ర కు శుభాకాంక్షలు తెలుపుతున్న బీసీ సంఘం నాయకులు పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు **వార్తా ప్రభ, విజయవాడ**

# విద్యార్థులకు స్కూలు కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కామినేని.





**కలిదిండి జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, ఆరుతెగలపాడు గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో విద్యార్థులకు విద్యా దీవెన కిట్లను పంపిణి చేసిన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్,ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతూ,విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకుంటూ, చదువు చెప్పిన గురువులకు, చదివిన పాఠశాల కు మంచి పేరు తేవాలని అలాగే మంచి నడవడికతో తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కామినేని పాఠశాల ఆవరణలో మొక్క నాటారు. ఈ కార్యక్రమం లో ఎన్డీఏ కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, జిల్లా విద్యా శాఖ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలి.

◆ ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**కలిదిండి జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం, ఆవకూరు గ్రామములో శ్రీ అభయాంజనేయ స్వామి వారి వార్షిక మహోత్సవం లో పాల్గొని, స్వామి వారిని దర్శించుకున్న కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని నియోజకవర్గ ప్రజలందరికీ మంచి జరగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నిల్వ చేసి ఉన్న తెల్లరాయి ఆకస్మిక తనిఖీ

## జిల్లా విజిలెన్స్ మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ సిబ్బంది





**చేజర్ల జూన్ 18 (వార్తాప్రభ)** మండలంలోని కొలపనాయుడు పల్లి గ్రామ సమీపంలో భారీగా నిల్వ చేసి ఉన్న తెల్ల రాయిని మంగళవారం జిల్లా విజిలెన్స్ మైనింగ్ ఏడి బాలాజీ నాయక్ వారి సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమతి పొందిన పొలము అసైన్మెంట్ భూమిగా గుర్తించడం జరిగింది. ఎమ్ డి ఎల్ అనుమతి పొందిన యజమాని వై సురత్నమ్మ గా ఉంది. అలాగే శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి మినరల్స్ పేరుమీద అనుమతి తీసుకున్నట్లు గుర్తించారు. అయితే ఇందుకు సంబంధించిన లీజుదారులు ప్రభుత్వ ఉద్యోగిగా కొలప నాయుడుపల్లి గ్రామంలో విధులు నిర్వహించడం గమనార్హం. మొత్తం 1200 టన్నులు తెల్లరాయి ఉన్నట్లు గుర్తించారు. అలాగే ఎదురుగా ఉన్న మరో తెల్ల రాయి నిల్వలను గుర్తించి అక్కడ 350 టన్నుల తెల్లరాయి ఉందని నిర్ధారించారు. మొత్తం 1550 టన్నుల తెల్లరాయి నిల్వ ఉన్నట్లు జిల్లా మైనింగ్ అధికారులకు తెలియ జేస్తామన్నారు. మైనింగ్ అధికారులు పర్మిషన్ లేకుండా నిల్వ ఉన్న రెండు చోట్ల తెల్ల రాయిని తరలించకూడదని గ్రామ విఆర్ఓ వీఆర్ఏ ను ఆదేశించారు జిల్లా అధికారులు నివేదించిన అనంతరం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# వీరవల్లి జడ్పీహెచ్ హైస్కూల్లో పాఠ్యపుస్తకాలు కిట్లు పంపిణీ

**హనుమాన్ జంక్షన్,జూన్18(వార్తాప్రభ)** బాపులపాడు మండలం వీరవల్లి జడ్పీ హైస్కూల్లో ,2024-25 నూతన విద్యా సంవత్సరం సంబంధించి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం,బూట్లు పలురకాల వస్తువులు కలిగిన కిట్లు విద్యార్థులకు అందజేయడం జరిగింది. 6వ తరగతి నుంచి పదోతరగతి విద్యార్థులు అందరికీ ఈ కిట్లు పంపిణీ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకుని ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమా వర ప్రసాద్, లంక సురేంద్ర మోహన్ బేనర్జి, సర్పంచ్ పిళ్ళా అనిత రామారావు, ఉప సర్పంచ్ లంక అజయ్, ఎంపీటీసీ అమృతవల్లి సూర్యనారాయణ, నాని, జడ్పీటీసీ గంగా భవాని, ప్రధానోపాధ్యాయురాలు, నిర్మల, పేరెంట్స్ కమిటీ మెంబెర్ అలుగుల దేవా, పలువురు మండాది రవీంద్ర, ఉపాధ్యాయులు సిబ్బంది, తల్లిదండ్రులు, పలువురు పాల్గొన్నారు.



# వార్తా ప్రభ కథనానికి స్పందన





◆ ఆర్టీసీ కాలనీ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీ రాం తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 18 (వార్తా ప్రభ)** సమస్యల వలయంలో ఆర్టీసీ కాలనీ పేరుతో వార్తా ప్రభ దినపత్రికలో జూన్ 18 మంగళవారం ప్రచురితమైన కథనానికి స్పందించిన స్థానిక శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య. ఆర్టీసీ కాలనీ సమస్యలలో వీధిలైట్ల సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు కు తెలియజేశారు. కమిషనర్ ఆదేశాలతో ఏ ఈ, డి ఈ, వర్క్ ఇన్స్పెక్టర్, శానిటరీ విభాగం వారు , ఎలక్ట్రీషన్లు ఆర్టీసీ కాలనీ చేరుకొని, చిన్న చిన్న సమస్యలతో వెలగని వీధిలైట్లు అన్నిటిని సరిచేశారు. మిగిలిన వీధిలైట్లు సమస్యను బుధవారం పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీకి చెందిన 39 వ బూత్ ఇంచార్జ్ గడ్డం రాంబాబు యాదవ్ మున్సిపల్ సిబ్బంది వెంట ఉండి వారికి పలు సూచనలు ఇస్తూ వీధిలైట్లు అన్ని వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

# జర్నలిస్టు శ్రీనివాసరావుని పరామర్శించిన బిసి సంక్షేమ సంఘం నాయకులు...



**మోపిదేవి,జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** మోపిదేవి శివారు రావివారిపాలెం గ్రామానికి చెందిన ఆంధ్రప్రభ రిపోర్టర్ మరియు మోపిదేవి మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొండపల్లి శ్రీనివాసరావు తండ్రిగారు కొండపల్లి ప్రసాదరావు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బీసీ సంఘం జిల్లా నాయకులు మంగళవారం మోపిదేవి శివారు రావివారిపాలెం గ్రామంలో తన స్వగృహం నందు శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు అందే జగదీష్ మరియు కృష్ణాజిల్లా బిసి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి చెన్నూ రంగారావులు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ విశ్రాంత ఉద్యోగి అనారోగ్యంతో మరణించడం బాధాకరం అని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులందరూ కొండపల్లి ప్రసాదరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం చైతన్య వేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి పఠాన్ కరీముల్లాఖాన్, అవనిగడ్డ నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సైకం దినేష్ కుమార్, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దాల వీరాస్వామి, మోపిదేవి మండలం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు మెరికనపల్లి నరేష్ బాబు, బీసీ సంఘం నాయకులు మోపిదేవి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టిగా పని చేద్దాం

◆ సమాజానికి సేవ చేద్దాం

◆ ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు (దాబా శ్రీను)



**విస్సన్నపేట జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర మూడవ ముఖ్యమంత్రిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత కె పవన్ కళ్యాణ్ బిజెపి పార్టీల సంయుక్త సారధ్యంలో ఏర్పడిన నూతన ప్రభుత్వ పరిపాలనలో మీడియా సోదరుల సహాయ సహకారాలతో అభివృద్ధి మార్గంలో ముందుకు వెళదామని తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ దాబా శ్రీను ఆత్మీయ సమావేశంలో చెప్పారు. సమిష్టిగా పని చేద్దామని సమాజానికి సేవ చేసేందుకు సమస్యల పరిష్కారానికి అందరి సహకారం అవసరం అన్నారు. తిరువూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా కొలికపూడి శ్రీనివాసరావు విజయవాడ పార్లమెంట్ సభ్యులుగా కేశినేని( చిన్ని) శివనాథ్ మరియు టిడిపి పెద్దల సహాయ సహకారాలతో ప్రతి ఒక్కరికి మంచి జరిగేందుకు టిడిపి ప్రభుత్వ పరిపాలన ప్రతిష్ట పెరిగేలా వేసే ప్రతి అడుగులో మీడియా మద్దతు సంపూర్తిగా కావాలని కలసికట్టుగా కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మర్రిబోయిన వెంకటేశ్వరరావు అలియాస్ చిన్నోడు ఎస్ సి నాయకులు ఎం ప్రభాకర్, జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ జిల్లా బీసీ నాయకులు పలగాని మాధవరావు దయక నారాయణ లలిత రామకృష్ణ మొవ్వ అమర ప్రసాద్ రెడ్డి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విటీపియస్ అధికారుల నిర్లక్ష్యం

## కృష్ణమ్మకు శాపం



**ఇబ్రహీంపట్నం జూన్ 18 (వార్తా ప్రభ ప్రతినిధి):** –డాక్టర్ ఎన్టిడిపెస్ అధికారుల నిర్లక్ష్యం పవిత్రమైన కృష్ణా నదికి శాపంగా మారింది. గత కొంతకాలంగా బుడమేరు వేడి నీటి కాలువ లోకి బూడిద తో కూడిన నీటిని విడుదల చేస్తూ కృష్ణనదిని కాలుష్యం కొరలోకి నేట్టేస్తున్నారు డాక్టర్ ఎన్టిటిపిఎస్ అధికారులు. కారణంగా బుడమేరు కాల్వ లో బూడిద మెట వేసి రేపు వర్షాలు పడగానే వరదలు వస్తే అంత కృష్ణ నది లోకి చేరి నీరు కలుషితమవుతున్నాయి. బుడమేరు కాలువలో బూడిద మాటలు వేసి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉంది. అంతేకాకుండా వర్షాలు పడినప్పుడు మీరు నదిలోకి వెళ్లకుండా వెనక్కి తన్ని తన్ని పంట పొలాలు నిట మునిగిపోయే ప్రమాదం ఉన్నది. ఇదంతా అధికారులు అందరికి తెలిసిన చూసి చూడనట్లు వ్యవహరిస్తోంది వి టి పి ఎస్ యాజమాన్యం..బూడిద కాల్వలో మేట వేసి తారకరామ పంపింగ్ నీరు అందక మెట్ట ప్రాంత రైతాంగం ఈరోజు నీటి ఎద్దడి ఎదుర్కొంటుంది అధికారికి కాసుల సంపాదనే తప్ప అరికట్టే ఆలోచన లేకపోవటం కడు శోచనీయం.కావున వీటీపీఎస్ అధికారులు తక్షణమే స్పందించి కాలువలోని బూడిదను తొలగించవలసినదిగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడవలసినదిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్ష కార్యదర్శులు చల్లా ఆంజనేయులు కూరుకుమల్లి సత్యవతి, ఇబ్రహీంపట్నం మండలం రూరల్ ఇంచార్జ్ ఇంచార్జ్ మారాసు కృష్ణమోహన్ కోస్తా ఆంధ్ర మహిళా మోర్చా ఇన్చార్జి శ్రీమతి చిగురుపాటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసిన రూరల్ ఎస్సై రామకృష్ణ.



**కైకలూరు జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వరాహపట్నం గ్రామంలో మాజీ మంత్రి కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ నివాసంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ను కైకలూరు రూరల్ ఎస్సై టి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి మొక్కను అందజేశారు.



# మీ కాలుకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తా..

## – మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

**హైదరాబాద్,జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి ఎంపీ నియోజకవర్గ ప్రజలకు సేవచేయడానికి ఎల్లప్పుడు ముందుంటానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈటల రాజేందర్‌కు అభినందన కార్యక్రమాన్ని ఎఫ్‌సీఐ కాలనీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఈటల మాట్లాడుతూ నా విజయాన్ని సువర్ణ అక్షరాలతో లిఖించవచ్చన్నారు. డబ్బు, మద్యాన్ని నమ్ముకున్న వారికి నా విజయం చెంపపెట్టు అన్నారు. మాట ఇచ్చినవాళ్లే గెలిపించినారని, ఓటర్లే నాకు ఓనర్లు అన్నారు. విశ్వాసం, నమ్మకం నామీద ఏవిధంగా పెట్టి గెలిపించారో అదేవిధంగా మీ కోసం కష్టపడి పనిచేస్తానన్నారు. ఎక్కడ సమస్యలున్నా పరిష్కరించడమే నా కర్తవ్యం అన్నారు. పిలుస్తే పలికే నాయకుడినని, మీ కాలుకు ముల్లు గుచ్చుకుంటే నా పంటితో తీస్తానని పేర్కొన్నారు..

# ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మంగళగిరి, జూన్ 18: (వార్తా ప్రభ ప్రతినిధి)** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న సందర్భంగా మంగళగిరి మండలం ఎర్రబాలెం ఆంజనేయ స్వామి ఆలయంలో జనసేన నాయకులు కాపురౌతు సుందరయ్య ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జన సేన నాయకులు తిరుమలశెట్టి కొండలరావు, బాణాల నాగేశ్వరరావు, లింగినేని శ్రీనివాస రావు, దాసరి వెంకటేశ్వర రావు, కోలా.సౌభాగ్య రావు, మాత్తే నాగరాజు, గుర్రాల మణికంఠ,బండారు రాజేశ్వరి, ఆకుల అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ వ్యాధి బాధిత బాలుని వైద్య ఖర్చులకు దీవెన ఫౌండేషన్ ఆర్థిక చేయూత



**విజయవాడ పశ్చిమ జూన్ 18 :(వార్తా ప్రభ ప్రతినిధి)** క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పదహారేళ్ల బాలుడు గంధం కుటుంబరావు (16) గంపలగూడెం మండలం కు చెందిన తండ్రి గంధం శ్రీను రోజువారీ కూలీ పని . బాలుడి కేమోతెరపి ట్రీట్మెంట్ గురించి సంవత్సరం నుంచి చాలా ఖర్చు చేస్తూ ఉన్నారు . చాలా ఇబ్బందికర పరిస్థితుల్లో ఉంటూ సహాయము కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఈరోజు ఆశ్రయించడం జరిగింది. మంగళవారం దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీసు తరుపున 10000/- రూపాయల ఆర్థిక సహాయం గ్రూప్ సభ్యులు హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ మాచవరం హెడ్ కానిస్టేబుల్ శ్రీను హాస్పిటల్ కి వెళ్లి వారికి అందజేయడం జరిగింది. పేదవారికి ఆపదలో ఉన్నవారికి క్యాన్సర్ పేషెంట్లకు సహాయము అందిస్తున్న గ్రూప్ సభ్యులకు తల్లి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎమ్మెల్యే కామినేని కి శుభాకాంక్షలు తెలియజేసిన గుడివాడ మాజీ ఎమ్మెల్యే



**కైకలూరు జూన్ 18 (వార్తా ప్రభ)** ఏలూరుజిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం, వరహాపట్నం గ్రామంలో ఈరోజు గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను కలిసి, కైకలూరు శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా,నూతనంగా ఎన్నికైన కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కు శాలువా కప్పి, పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేసిన గుడివాడ మాజీ శాసనసభ్యులు రావి వెంకటేశ్వరరావు, తదితరులు.

# 21 న పిరమిడ్ వద్ద వివిధ సంస్థల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహణ



**జంగారెడ్డిగూడెం,జూన్ 18 (వార్తాప్రభ) :** ఏలూరు జిల్లా,జంగారెడ్డిగూడెం పట్టణం శేషాద్రినగర్ లోని ది పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీగౌరీ సుభద్ర పిరమిడ్ ధ్యాన కేంద్రం ఎదురుగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన ప్రాంగణంలో వాకర్స్ క్లబ్,ఆధ్యాత్మిక సంస్థలు మరియు ఇతర యోగా, స్వచ్ఛందసంస్థల సంయుక్త నిర్వహణలో జూన్ 21,శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని ఉదయం ఆరు నుండి ఎనిమిది గంటల వరకూ యోగా మరియు ధ్యానం ఆరోగ్యాభిలాషులు, ధ్యానుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని పిరమిడ్ ట్రస్ట్ అధ్యక్ష,కార్యదర్శులు కాకి రామకృష్ణ, తటవర్తి కృష్ణ తెలిపారు. ఆరు నుండి ఏడు గంటల వరకూ యోగాసనాలు, ఏడున్నర వరకూ ధ్యానం అనంతరం ఎనిమిది గంటల వరకూ సత్సంగంతో పాటు శిక్షణ పూర్తిచేసుకున్న చిన్నారులకు ధ్రువపత్రాలు పంపిణీ ఉంటాయని, అల్పాహారంతో కార్యక్రమం పూర్తవుతుందని పిరమిడ్ ప్రతినిధులు తెలిపారు. కాగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రకటించిన నాటి నుండి జంగారెడ్డిగూడెం పిరమిడ్ ట్రస్ట్ యోగా దినోత్సవం వివిధ సంస్థలతో కలిసి నిర్వహిస్తోందని పిరమిడ్ ట్రస్ట్ ప్రతినిధులు తెలుపుతూ కార్యక్రమానికి అందరికీ ఆహ్వానం పలికారు

# సీఎం చంద్రబాబుకి ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర కార్యవర్గం అభినందనలు



**విజయవాడ , జూన్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి నూతన ప్రభుత్వానికి ఎంఈఓ 1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు సామల సింహాచలం,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రవి నాయక్ లు అభినందనలు తెలియ చేసారు. మంగళవారం గూగుల్ మీట్ ద్వారా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలియచేస్తూ తీర్మానం ఆమోదించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం మాట్లాడుతూ ఉద్యోగులకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎన్నో మేలులు చేసిన చంద్రబాబు నాయుడు తిరిగి లక్షలాది మంది ఉద్యోగ,ఉపాధ్యాయుల అభిమానం చూరగొని మరల నాలుగో సారి ముఖ్యమంత్రి కావడం చాలా హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు 1 ల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎంఈవో కార్యాలయం నిర్వహణ గ్రాంటు గత ఏడాది నుండి విడుదల కాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కావున ఎంఈఓ ఆఫీస్ గ్రాంట్ ను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎంఈఓ 1 లకు సెల్ఫ్ డ్రాయింగ్ పవర్స్ కల్పించాలని కోరుతున్నామన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఎంఈఓ 1& 2 లకు విడుదల చేసిన జాబ్ చార్ట్ ఉత్తర్వులు జీవో నెంబర్ 89 కు విరుద్ధంగా చాలాచోట్ల ఆర్ జేడీలు, డీఈవోలు అన్ని విధులను ఎంఈఓ 1 లు చేయాలని ఒత్తిడి తెస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో జీవో నెంబర్ 89 ప్రకారం జాబ్ చార్ట్ ఖచ్చితంగా అమలు జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నామన్నారు. అదేవిధంగా ఎంఈవో లుగా పాఠశాలల పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్న తమకు వాహన సౌకర్యం కల్పించాలని కోరుతున్నామన్నారు. పై అంశాలపై త్వరలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కలిసి ప్రాతినిధ్యం చేయాలని కార్యవర్గం లో తీర్మానించారు.ఈ సమావేశంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఎంఈఓ 1 సంఘ నాయకులు పాల్గొన్నారు.

# శాసనసభ్యుడు కలసిన కలిసిన కలంకారి అసోసియేషన్ ప్రతినిధులు



**పెడన,జూన్ 18 (వార్తాప్రభ) :** నియోజకవర్గ శాసనసభ్యునిగా ఎన్నికైన కాగిత కృష్ణ ప్రసాద్ కు కలంకారీ అసోసియేషన్ తరపున ప్రతినిధులు మంగళవారం అభినందనలు తెలియజేశారు. నాగేశ్వరరావు పేటలోని ఆయన నివాసంలో కలసి అభినందించారు. ఎలక్షన్ క్యాంపెయిన్ లో భాగంగా పెడన విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు కలంకారి పరిశ్రమ అభివృద్ధికి నీళ్ల తీత నిమిత్తం 10ఎకరాల నీటి సదుపాయం కలుగు చేస్తానని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని నెరవేర్చే విధంగా సీఎం దృష్టికి కాగిత కృష్ణ ప్రసాద్ ముఖ్యమంత్రి ద్రుష్టి కి తీసుకెళ్లాలని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.కలంకారీ వైస్ ప్రెసిడెంట్ మెట్ల దుర్గా నాగేశ్వరావు (చిన్న)సెక్రెటరీ సజ్జ నాగేశ్వరావు జాయింట్ సెక్రెటరీ కట్ట నిర్మల్ కుమార్ సభ్యులు, బట్టలు భాను ప్రకాష్,సజ్జ మహేష్, పిచ్చుక కోటేశ్వరావు ఇతర పెడన ప్రముఖులు పాల్గొన్నారు. బొమ్మిడి వరప్రసాద్ నలుగురి ఆంజనేయులు కలంకారి సభ్యులు పాల్గొన్నారు

# గృహ, సమాచార శాఖ మంత్రి పార్థసారధికి సీనియర్ జర్నలిస్ట్ సజ్జన రావు శుభాకాంక్షలు



**విజయవాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణం సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మాత్యులు కొలుసు పార్థసారథి ని విజయవాడలోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్య దినపత్రిక ఎడిటర్ కన్నెగంటి సజ్జన్ రావు, స్టేట్ బ్యూరో రిపోర్టర్ శ్రీహరిబాబు మరియు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# కనీస పెన్షన్ సౌకర్యం లేని నూతన పెన్షన్ విధానం రద్దు చేయాలి - కామ్రేడ్ శంకర్ రావు





**గూడూరు,జూన్ 18 (వార్తాప్రభ) :** తిరుపతి జిల్లా, గూడూరు బ్రాంచ్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ సర్వ సభ్య సమావేశం నందు ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకరరావు మాట్లాడుతూ పెరిగిన కరువు బృత్యం, మరియు నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులకు వెంటనే ఎనిమిదవ వేతన సంఘం ఏర్పాటు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కామ్రేడ్ శంకర రావు డిమాండ్ చేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గూడూరు బ్రాంచ్ సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న కామ్రేడ్ శంకర రావు మాట్లాడుతూ నూతనముగా ఎన్నికైన ప్రభుత్వం రైల్వే కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రాథమిక హక్కు అయిన కనీస పెన్షన్ సౌకర్యం లేని నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, సేఫ్టీ విభాగాలలో పని చేస్తున్న అందరికీ రిస్క్ అలవెన్సు ఇవ్వాలని, ఇంజనీరింగ్ సిబ్బందికి పెట్రోలింగ్ దూరాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. విజయవాడ రైల్వే డివిజన్ డి యర్ యు సి సి మెంబర్ మరియు రోటరీ కోస్ట్ ల్ జోన్ అసిస్టెంట్ గవర్నర్ శ్యామసుందరరావు ( మయూరి శ్యామ్ యాదవ్ ) మాట్లాడుతూ గూడూరు మేజర్ రైల్వే జంక్షన్ కనుక గూడూరులో వందే భారత్ ట్రైన్ లకు హాల్ట్ ఇవ్వాలని గూడూరు రైల్వే స్టేషన్ నందు మౌలిక సదుపాయాలు , అలాగే కరోనా సమయంలో అపిన కొన్ని ట్రైన్స్ ను తిరిగి పునర్దించాలన్నారు. అలాగే గూడూరు రైల్వే స్టేషన్ మరి కొన్ని మౌలిక సదుపాయాలతో కూడిన మెమొరాండంను సమర్పించి త్వరతి గతిని పరిష్కారం అయ్యేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భముగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయ-వాడ డివిజనల్ సెక్రెటరీ కామ్రేడ్ లీల మాట్లాడుతూ రైల్వే కార్మికుల హక్కుల కోసం సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎప్పుడూ పోరాడుతుందని, రాబోయే రైల్వే ఎన్నికలలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ను ఏకైక గుర్తింపు యూనియన్ గా గెలిపించాలని కోరారు. గూడూరు బ్రాంచ్ సర్వ సభ్య సమావేశం సందర్భముగా స్థానిక రైల్వే ఇన్స్టిట్యూట్ లో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అలాగే రైల్వే కార్మికులకు ఈ .ఎన్. ఈ.ఎల్.ఆసుపత్రి వారి సౌజన్యంతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయటం జరిగింది. దీనిలో భాగముగా రైల్వే కార్మికులకు రక్త పరీక్షలు, దంత పరీక్షలు ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో హింద్ మజ్దూర్ సభ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ జి ఎన్ శ్రీనివాస రావు , మజ్దూర్ యూనియన్ డివిజనల్ ప్రెసిడెంట్ రామ గుప్త, సహాయ డివిజనల్ కార్యదర్శి శేఖర్ బాబు, గూడూరు బ్రాంచ్ సెక్రెటరీ కామ్రేడ్ మర్రి నాగేశ్వర రావు గారు, సహాయ మెడికల్ సూపరింటెండెంట్ రమణ రావు గారు, డివిజనల్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస రావు , మహిళా కార్మికులు, యువ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# గ్రామసేవలో మాజీ సర్పంచ్ నందమూరి మురళీకృష్ణప్రసాద్..



**హనుమాన్ జంక్షన్,జూన్ 18 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వీరవల్లీ గ్రామం నుంచి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పై కొన్ని నెలల క్రితం పెద్ద గుంతలు ఏర్పడి రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షకాల సీజన్ లో గుంతలు పెద్దవిగా మారడంతో నానా కష్టాలు పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు పడి చాలా ప్రమాదానికి గురై గాయపడ్డారు. గ్రామస్తులు కష్టాలను గుర్తించిన మాజీ సర్పంచ్ నందమూరి మురళీ కృష్ణప్రసాద్ తన స్వంత నిధులతో గుంతలు మరమ్మత్తులు చేయించారు. రోడ్డు మరమ్మత్తులు చేసి సమస్యను పరిష్కరించడంతో మమల్ని పెద్ద గండం నుంచి తప్పించారని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మరమ్మత్తులు చేయడానికి ముందుకు వచ్చిన మాజీ సర్పంచ్ నందమూరి మురళీ కృష్ణప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు..

# ప్రతి ఒక్కరికీ దానం చేసే గుణం ఉండాలి డా. చప్పిడి



**కాకినాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ వివేకానంద వారి ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై నవ ప్రసాద్ అధ్యక్షతన జగన్నాధపురం జనావళి వృద్ధాశ్రమం నందు జెడ్ సి అలై రజనీ గౌరీ సోదరుడి జ్ఞాపకార్థం వృద్దులకు బట్టలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ 106 గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు, విశిష్ట అతిధిగా అలయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్స్ మెంబర్షిప్ చైర్మన్ అలై డా. చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ దానం చేసే గుణం ఉన్నపుడే కష్టాలలో ఉన్న వారికి సాయం అందుతుందని రజని గౌరి సోదరుని జ్ఞాపకార్థం వృద్ధులకు వస్త్రదానం చేయడం వలన వారికి ఎంతోకొంత మేలు చేసినవారం అవుతామని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు కూడా మనకు సంబంధించిన పుట్టినరోజులు వంటి పండుగలు ఇటువంటి సహాయ కార్యక్రమాలు చేయదలచిన వారు మీ దగ్గరలో ఉన్న అనాధాశ్రమాల్లో గాని వృద్ధాశ్రమాల్లో గాని నిర్వహించుకున్నట్లయితే అక్కడి వారి మనసుల్లో ఆనందం నింపిన వారు అవుతామని అన్నారు.

# రవాణాశాఖ అభివృద్ధికి కృషి చేద్దాం - మంత్రి యం. రాంప్రసాద్ రెడ్డి





**విజయవాడ, జూన్ 18 (వార్తాప్రభ) :** శాఖపరంగా ప్రజలకు సేవలందించేందుకు మరెంత చేరువుగా అధికారులు ఉద్యోగులు ఉండాలని రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టబోయే ఎం రాంప్రసాద్ రెడ్డి అన్నారు. స్థానిక రామవరప్పాడు రింగ్ సమీపంలోని కె హోటల్ నందు మంగళవారం నాడు రవాణాశాఖ ఉద్యోగుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా మంత్రి యం. రాంప్రసాద్ రెడ్డి ని కలసి పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించేదానిలో అధికారులు ఉద్యోగులతో కలసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాఖాపరంగా ప్రజలు కోరుకున్న సేవలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా ముందుండలన్నారు. రవాణాశాఖ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించే విధంగా ఉన్నతాధికారులతో త్వరలోనే సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కూటమి అభ్యర్థుల గెలుపు, నా గెలుపునకు ఉద్యోగులు పాత్ర ముఖ్యంగా ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఐ రఘుబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను తూచా తప్పకుండా అమలు చేసే దాంట్లో అధికారులు ఉద్యోగులు, సిబ్బంది ఎల్లప్పుడూ ముందుంటారని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరి, సహదక్షులు డి శ్రీనివాస్, కోశాధికారి యం ఆనంద్ కుమార్, జోనల్ అధ్యక్షులు యం. రాజుబాబు, యం శ్రీనివాసరావు, పి లక్ష్మీకర్ రెడ్డి, సంఘ నాయకులు వి రాకేష్ మధుకర్ బాబు,ఇ రమాదేవి, బాలజ్యోతి,టి అనురాధ, కెవివి నాగ మురళి, విహెచ్ పైడిరాజు,ఎ బాలరాజు, ఎన్ నాగశంకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడవారు బరువు ఎక్కువగా ఉంటే క్యాన్సర్ వస్తుందా..






**వార్తాప్రభ ఆరోగ్య చిట్కాలు**

నేటి కాలంలో చాలా మంది ఊబకాయ సమస్యని ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా ఆడవారికి చాలా సమస్యలొస్తాయి. ఇందులో గర్భాశయ క్యాన్సర్ ఒకటి. దీని గురించి పూర్తి వివరాలు మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అనేక మంది ఊబకాయ సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక ఆరోగ్య సమస్యలకు ఊబకాయం ప్రధాన కారకంగా మారింది. అలానే గర్భాశయ క్యాన్సర్‌కు కూడా ఊబకాయంతో ముప్పు వాటిల్లుతుంది.

**హార్మోన్ ఇన్‌బ్యాలెన్స్..** హార్మోన్ అసమతుల్యత కారణంగా ఆడవారిలో ఊబకాయం, బరువు పెరుగుతున్నారు. ఈ హార్మోనల్ ఇన్‌బ్యాలెన్స్ అనేది గర్భాశయ క్యాన్సర్ కారకాల్లో ప్రధానమైందని చెప్పొచ్చు. శరీరంలోని కొవ్వు కణాలు ఈస్ట్రోజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది పునరుత్పత్తి వ్యవస్థలో కీ రోల్ పోషిస్తుంది. ఆడవారిలో, ఈస్ట్రోజెన్ ఋతు చక్రాన్ని కంట్రోల్ చేస్తుంది. అంతేకాకుండా జననాంగాల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అయితే, ఆడవారి శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉన్నప్పుడు, శరీరం అవసరమైన దానికంటే ఎక్కువ ఈస్ట్రోజెన్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ అదనపు ఈస్ట్రోజెన్ గర్భాశయం లైనింగ్ మందంగా మారడానికి కారణమవుతుంది. దీనిని 'ఎండోమెట్రియల్ హైపర్‌ప్లాసియా' అని అంటారు. దీనిని గుర్తించడానికి రెగ్యులర్ హెల్త్ చెకప్స్ అవసరం. అలా కాకుండా దీనిని నిర్లక్ష్యం చేస్తే క్యాన్సర్‌గా మారుతుంది. దీంతోపాటు, ఊబకాయం తరచుగా ప్రొజెస్టెరాన్ తక్కువ స్థాయిలకు దారితీస్తుంది.

**దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్..** ఊబకాయం శరీరం అంతటా దీర్ఘకాలిక ఇన్ఫ్లమేషన్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఈ ఇన్ఫ్లమేషన్ సెల్యులార్ దెబ్బతినడానికి దారితీస్తుంది. సాధారణ సెల్యులార్ ఫంక్షన్లకు ఇబ్బందిని కలిగిస్తుంది. క్యాన్సర్ అభివృద్ధికి అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇన్ఫ్లమేటరీ కణాలు సైటోకిన్స్ అని పిలిచే రసాయనాలను విడుదల చేస్తాయి. ఇవి DNA దెబ్బతినడానికి కారణమవుతాయి. దీంతో గర్భాశయంలోని క్యాన్సర్ కణాలు పెరుగుతాయి. ఇన్ఫ్లమేషన్ తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించడం మంచిది. దీంతో గర్భాశయ క్యాన్సర్‌ని మొదట్లోనే గుర్తించొచ్చు.

**ఇన్సులిన్ రెసిస్టెన్స్..** మరో ముఖ్య అంశం ఇన్సులిన్ రెసిస్టెన్స్. ఇది ఊబకాయం ఉన్నవారిలో ఒక సాధారణ పరిస్థితి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడే హార్మోన్ అయిన ఇన్సులిన్‌కు శరీర కణాలు తక్కువగా స్పందించినప్పుడు ఇన్సులిన్ నిరోధకత ఏర్పడుతుంది. ఇది ఇన్సులిన్-వంటి వృద్ధి కారకాల (IGFs) స్థాయిలతో పాటు రక్తప్రవాహంలో ఇన్సులిన్ అధిక స్థాయికి దారితీస్తుంది. ఇన్సులిన్, IGFలు రెండూ కణాల విస్తరణను ప్రోత్సహిస్తాయి. అంతేకాకుండా అపోప్టోసిస్ (ప్రోగ్రామ్డ్ సెల్ డెత్) నిరోధిస్తాయి. క్యాన్సర్ కణాలు అభివృద్ధి చెందడానికి, పెరగడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తాయి. గర్భాశయంలోని ఎండోమెట్రియల్ కణాలు ఈ ప్రభావాలకు ప్రత్యేకించి సున్నితంగా ఉంటాయి. గర్భాశయ క్యాన్సర్ అభివృద్ధిలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ కీ రోల్ పోషిస్తుంది.

**రోగ నిరోధక ప్రతిస్పందన..** అధిక కొలెస్ట్రాల్ ఇమ్యూన్ రెస్పాన్స్‌ను దెబ్బతీస్తుంది. ఇది క్యాన్సర్ కణాలను గుర్తించడంలో, నాశనం చేయడంలో ప్రభావాన్ని తగ్గిస్తుంది. క్యాన్సర్‌గా మారే వాటితో పాటు అసాధారణ కణాలను గుర్తించడంలో, వాటిని తొలగించడంలో రోగనిరోధక వ్యవస్థ ముఖ్య పాత్ర పోషిస్తుంది. ఊబకాయం ఉన్న వ్యక్తులలో, రోగనిరోధక ప్రతిస్పందన గర్భాశయంలోని క్యాన్సర్ కణాలను గుర్తించడంలో, దాడి చేయడంలో విఫలమవుతుంది, దీంతో మరింత పెరిగే అవకాశం ఉంది.

**ఏ జాగ్రత్తలు తీసుకోవాలంటే..** గర్భాశయ క్యాన్సర్ ఎలా అభివృద్ధి చెందుతుందో తెలుసుకోవాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి.. సమతుల్య ఆహారం తీసుకోవడం వర్కౌట్ చేయడం బరువును నిర్వహించడం గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ముఖ్య మార్గాలు. అధిక బరువు కారణంగా వచ్చే ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తే గర్భాశయ క్యాన్సర్ వంటి సమస్యలు చాలా వరకూ తగ్గుతాయి.

# శనగపిండిలో వీటిని కలిపి ప్యాక్ వేస్తే మొటిమలు, మచ్చలు మాయం..



కొందరికీ మొటిమలు వస్తాయి. అవి తగ్గాక మచ్చలు తగ్గవు. దీంతో చూడ్డానికి ముఖంపై నల్ల మచ్చలు ఉంటాయి. వీటిని తగ్గించే బెస్ట్ ప్యాక్ గురించి తెలుసుకోండి. టీనేజీలోకి వచ్చాక చాలా మందికి మొటిమలు వస్తుంటాయి. టీనేజ్ దాటిన తర్వాత కూడా కొంతమంది అనేక కారణాల వల్ల మొటిమలు వస్తుంటాయి. అయితే, వీటి తాలుకూ మచ్చలు అయితే అంత త్వరగా వదలవు. వాటిని దూరం చేయాలంటే ఇంట్లోనే ఓ టిప్ ఫాలో అవ్వొచ్చు. అందుకోసం కావాల్సిన పదార్థాలు.. తయారీ విధానం తెలుసుకోండి.

**కావాల్సిన పదార్థాలు..** నగపండి 1 టీ స్పూన్, పసుపు పావు టీస్పూన్ పెరుగు అర టీ స్పూన్

**తయారీ విధానం..** ముందుగా ఓ గిన్నెలో 1 టీస్పూన్ శనగపిండి, పసుపు వేసి కలపండి. అందులోనే పెరుగుని వేసి కలిపి ప్యాక్‌లా తయారుచేయండి.

**అప్లై చేయడం..** తయారైన ఫేస్‌ప్యాక్‌ని ముఖంపై మొటిమలు, మచ్చలు ఉన్న ప్లేస్‌లో రాయండి. 20 నిమిషాల పాటు అలానే ఉండి. తర్వాత నీటిని చల్లి స్క్రబ్ చేస్తూ క్లీన్ చేయండి.

**ఎన్నిసార్లు..** మొటిమలు, మచ్చలు ఎక్కువగా ఉంటే ఫేస్-ప్యాక్‌ని వారానికి కనీసం 3 సార్లు రాయండి. దీంతో మెల్లిమెల్లిగా సమస్య తగ్గుతుంది. దానిని బట్టి ఈ ప్యాక్‌ని అప్లై చేయడం కూడా తగ్గించొచ్చు.

**శనగపిండి..** నగపిండిలో జింక్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది చర్మ రంధ్రాలను క్లీన్ చేస్తుంది. మొటిమలకి కారణమయ్యే బ్యాక్టీరియాని నాశనం చేయడంలో హెల్ప్ చేస్తుంది. ఇందులోని ఆల్కలీన్, ఎక్స్‌ఫోలియేటింగ్ గుణాలు మొటిమలు, మచ్చల్ని తగ్గిస్తాయి.

# బాలికల వసతి గృహాన్ని మైలవరంలోనే కొనసాగించాలి:ఎస్ ఎఫ్ ఐ







**మైలవరం,జూన్ 18 (వార్తాప్రభ) :** స్థానిక బాలికల వసతి గృహాన్ని మైలవరంలోనే కొనసాగించాల ని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ ఎఫ్ ఐ)ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్ఎఫ్ఐ మైలవరం మండల కార్యదర్శి ఎం.చరణ్,మండల ఉపాధ్యక్షులు పి.సాయి మంగళవారం మైలవరం మండల తహశీల్దార్ నుకలిసి వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ మైలవరం పట్టణం లో 2009-10 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ స్థాయి విద్యార్థినుల సౌకర్యార్థం ప్రభుత్వం బాలికల వసతి గృహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అయితే ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కలెక్టర్ ఆర్డర్ ఇచ్చారని చెప్పి హాస్టల్ వార్డెన్ ఇక్కడ ఉన్న వసతి గృహాన్ని గొల్లపూడి ప్రాంతంలో మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిపై అనేకమార్లు హాస్టల్ వార్డెన్ తో మాట్లాడే ప్రయత్నం చేసినా అందుబాటులో ఉండటం లేదన్నారు. గడచిన వారం రోజుల కాలంలో మైలవరం ప్రాంతం విద్యార్థులకు గానీ, ఎవరికి ఎటువంటి సమాచారం లేకుండా హాస్టల్ మార్చడం సబబు కాదన్నారు. ఇక్కడి నుంచి హాస్టల్లో ఎత్తివేయడం అంటే విద్యార్థులకు చదువులు దూరం చేయడమే అవుతుందని అన్నారు.పేద మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునేందుకు హాస్టల్ చాలా ఉపయోగకరంగా ఉందని వెల్లడించారు.మైలవరం నియోజకవర్గ కేంద్రంలో రెండు డిగ్రీ కాలేజీలు ఒక ఇంజనీరింగ్ కాలేజీ, మూడు ఇంటర్మీడియట్ కళాశాలలో ఉన్నాయని వీటితోపాటు మైలవరం పట్టణానికి సమీపంలో మరో ఇంజనీరింగ్ కళాశాల కూడా ఉందని తెలియజేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి ఈ కళాశాలల్లో చదివే ఎంతోమంది విద్యార్థినులకు ఈ వసతి గృహం ఎంతగానో దోహదపడు తుందని పేర్కొన్నారు.దీనిని పరిగణలో కి తీసుకొని మైలవరం నియోజకవర్గ కేంద్రంలోనే బాలికల వసతి గృహాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేని పక్షంలో విద్యార్థులతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.వినతి పత్రం అందజేసిన వారిలో బి.దీపక్, డి.అవినాష్ ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఉద్యోగుల సంఘం నేత ఎంబికృష్ణ యాదవ్




**హైదరాబాద్, జూన్ 18 (వార్తాప్రభ) :** మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టు కు భూమి పూజ సీఎం రేవంత్ రెడ్డి చేశారు. ఈ కార్యక్రమములో, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , టాటా టెక్నాలజీ ప్రతినిధులు, హైదరాబాద్ జిల్లా గెజిటెడ్ ఉద్యోగుల సంగం అధ్యక్షులు ఏం.బి.. కృష్ణ యాదవ్ సీఎంకి కి పుష్ప గుచ్చం అందించి స్వాగతం తెలియజెశారు. ఈ కార్యక్రమం లో పి. జ్యోతి రాణి ప్రిన్సిపాల్ & శిక్షణ అధికారులు. మల్లేష్,. స్వప్న,. శ్రీనివాసరావు,. శ్రీనివాస్,. అజయ్,. జాకీర్,. సత్యనారాయణ,. సుధాకర్ రెడ్డి,. అడ్మిటెడ్ ఆఫీసర్ చంద్రశేఖర్,. గని,. భాష,. సందీప్ తదితరులు ఐ .టి. ఐ.ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నాపురం రైతులకు న్యాయస్థానం ద్వారా 12 లక్షల చెల్లింపు..

● సుప్రీంకోర్టు కూడా రైతులకు అనుకూలంగా తీర్పు..

**మచిలీపట్నం,జూన్ 18 (వార్తాప్రభ) :** మచిలీపట్నం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి వి.దేవిసాయి శ్రీవాణి మంగళవారం ఒక్కరోజులో 20కేసులు పరిష్కరించి చిన్నాపురం రైతులు కి 12 లక్షలు గోల్డ్ రుణామాఫీ నష్టపరిహారం అందచేసినారు.కృష్ణా జిల్లా మచిలీపట్నం నియోజకవర్గంలో చిన్నాపురం కృష్ణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ తమను మోసం చేసిందని చిన్నాపురం పరిసరగ్రామ ప్రాంత రైతులు నాలుగు సంవత్సరాల క్రితం కృష్ణా జిల్లా పర్మనెంట్ లోకాదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ లో వివిధ కేసులు దాఖలు చేశారు. ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించిన తమకు రుణమాఫీ వర్తించకుండా చిన్నాపురం బ్రాంచ్ లో తమని ఇబ్బందులకు గురి చేశారని రైతులు పేర్కొన్నారు.కేసులు విచారించిన పర్మనెంట్ లోకదాలత్ రైతులు కిఅనుకూలంగా తీర్పులుచెప్పింది. బ్యాంకు అధికారులు ఆ తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర హైకోర్టులో అప్పీల్ దాఖలు చేశారు .రాష్ట్ర హైకోర్టులో కూడా రైతులు కిఅనుకూలంగా తీర్పులు వచ్చాయి. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ప్రభుత్వం సుప్రీంకోర్టు వెళ్ళింది .సుప్రీంకోర్టులో కేసును స్వీకరించలేదు కింద కోర్ట్ తీర్పు ప్రకారం రైతులకు గోల్డ్ రుణమాఫీ చెల్లించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అయినా అధికారులు లో చలనం రాలేదు. రైతుల తరఫున సీనియర్ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మొదటి నుండి కేసులు వాదిస్తూ సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయకపోవడంతో బ్యాంకు ఫర్నిచర్ ను జప్తు చేయడానికి మచిలీపట్నం ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఎగ్జిక్యూషన్ పిటిషన్లు దాఖలు చేశారు .చిన్నాపురం బ్రాంచ్ లో ఫర్నిచర్ ను కోర్టు జప్తు చేసింది .అప్పుడు బ్యాంకు అధికారుల్లో కదలిక వచ్చింది .మంగళవారం చిన్నాపురం చెందిన దాలిపత్తి అన్నపూర్ణకు 78,000 బందారులంక కొండలరావుకు 48,500 జంపాన నాగమల్లేశ్వరరావు 30000 బొమ్మసాని వెంకటేశ్వర కు 58 వేల రూపాయలు ,బందారు. లంక గోపాలరావు 79000 గొర్రె నాగేశ్వరావుకు 59000 కేసన వెంకట శ్రీనివాసరావుకు 72000 కాగిత ధనలక్ష్మికి 1,18,000 దేవరపల్లి సత్యనారాయణకు 81000 గోవా తాటి శేఖర్ కు 24000 దోవారి వెంకటేశ్వరావుకు 1,52,000 కాట్రగడ్డనాగేశ్వరావు 40 000 చలమలశెట్టివెంకటరమణ కు 36,375 గోరిపర్తి కనకచింతయ్యకు 41,500 బండి పాలాద్రిరావు కు 31,000 జన్నునాగేశ్వరావుకు 21000, చిగురుపల్లి బాలస్వామికి 58,500,మోర్లగోపమ్మకు 47,500 పామర్తి రామకృష్ణకు 78,000 కుంచనపల్లి మార్కుకు 16,000 సొంటి సాంబశివరావుకు 54000 బ్యాంక్ అధికారులు ద్వారా న్యాయస్థానం మంగళవారం బహిరంగ కోర్టులో రైతులకు నేరుగా అందజేశారు. తమకు న్యాయం జరిగినందుకు చిన్నాపురం రైతులు హర్షమ్ వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అడ్వకేట్ లంకిశెట్టిబాలాజీ మాట్లాడుతూ బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రైతులు గత ఐదు సంవత్సరాలుగా మానసిక వేదన కి గురయ్యారని,చట్టం ప్రకారం రైతులు అర్హులైన అధికారులు అలసత్వంతో రైతులు నష్టపోయిన అంతిమంగా న్యాయస్థానం ద్వారా న్యాయం పొందారని బాలాజీ అన్నారు .తమకున్యాయం చేసినందుకు రైతులందరూ న్యాయవాది బాలాజీని అభినందించారు



ప్రకాశం జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్,యాదవ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డా నూకసాని బాలాజీ యాదవ్ ను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ యాదవ్ మరియు ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి బీసీ నేత పెద్దిబొయిన శ్రీనివాస్ యాదవ్ తదితరులు సత్కరిస్తున్న చిత్రం

**–విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :**




నూజివీడు మండలం కొత్త రావిచర్ల గ్రామంలో నూజివీడు సర్పంచుల సంఘం అధ్యక్షులు కాపా శ్రీనివాసరావు ప్రభుత్వ పాఠశాలలో పాఠ్య పుస్తకాలు బూట్లు నోట్ బుక్ లను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు షరీఫ్, పార్టీ నాయకులు ముల్లంగి మోషే ,రామకృష్ణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

**–నూజివీడు,జూన్ 18 (వార్తాప్రభ) :**

# మెగా ఫ్యామిలీతో పెట్టుకొని తోక ముడిచినట్లేనా?



వార్తాప్రభ సినిమా..

తెలుగు సినీ పరిశ్రమను కేవలం నాలుగు కుటుంబాలే శాసిస్తున్నాయని, వారిచేతుల్లోనే పరిశ్రమ ఉందని, ఈ నాలుగు కుటుంబాలు చెప్పిందే వేదం అన్నట్లుగా జరుగుతోందంటూ కొన్నాళ్ల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్న సంగతి తెలిసిందే. ఆ నాలుగు కుటుంబాల్లో మెగా కుటుంబం ఒకటి. చిరంజీవి, పవన్ కల్యాణ్, రామ్ చరణ్, అల్లు అర్జున్ ఈ కుటుంబం నుంచి స్టార్ హీరోలుగా కొనసాగుతున్నారు. వీరిలో పవన్ కల్యాణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఉప ముఖ్యమంత్రి అయ్యారు. ఎన్నికల ప్రచార సమయంలోనే పవన్ కు ట్వీట్ ద్వారా మద్దతిచ్చిన అల్లు అర్జున్ నంద్యాల నుంచి పోటీచేస్తున్న తన మిత్రుడు కిషోర్ రెడ్డికి మద్దతిచ్చేందుకు స్వయంగా సతీసమేతంగా నంద్యాల వెళ్లారు. ఆ విషయంమీదే పవన్ కల్యాణ్ అభిమానులు, అల్లు అర్జున్ అభిమానుల మధ్య సోషల్ మీడియాలో యుద్ధం జరుగుతోంది. ఆ సినిమాను ఫ్లాప్ చేసిన మెగా అభిమానులు అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప2 సినిమా చేస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఈ ఏడాది ఆగస్టు 15న విడుదల కావాల్సి ఉన్నప్పటికీ షూటింగ్ ఆలస్యం కావడంతో డిసెంబరు ఆరోతేదీకి వాయిదా పడింది. ఈ నిర్ణయానికి కొద్దిరోజుల ముందునుంచే పవన్ కల్యాణ్ అభిమానులు, మెగా అభిమానులంతా అల్లు అర్జున్ పై ట్రోలింగ్ ప్రారంభించారు. ఆ ట్రోలింగ్ ప్రస్తుతం తీవ్రదశలో ఉంది. గతంలో పవన్ కల్యాణ్ గురించి 'చెప్పను బ్రదర్' అనే డైలాగ్ ను అల్లు అర్జున్ వాడారు. దీంతో 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' సినిమాను మెగా అభిమానులు ఫ్లాప్ చేశారు. ఈ సినిమాకు కలెక్షన్లు కొంచెం కూడా రాలేదు. అల్లు అర్జున్ ఏం చేస్తారో? తాజాగా అదే పరిస్థితి ఇప్పుడు ఏర్పడింది. అయితే అప్పటికన్నా ఇప్పుడు మరింత తీవ్ర దశలో ఉంది. ఈ సమయంలో పుష్ప2ను విడుదల చేస్తే కలెక్షన్లు రావు.. అసలే పార్ట్2పై నమ్మకంతో రూ.400 కోట్లకుపైగా ఖర్చుపెట్టామనే భావనలో ఉన్న మైత్రీ మూవీ మేకర్స్ అధినేతలు సినిమాను వాయిదా వేయాలని నిర్ణయించారు. ప్రస్తుతం పుష్ప2 విడుదలైతే ఫ్లాప్ అవడం ఖాయమనే నిర్ణయానికి వారు వచ్చారని, అదే కాకుండా షూటింగ్ ఆలస్యంగా జరుగుతుండటం కూడా నిర్మాతలకు వరంలా మారింది. డిసెంబరు నెలకల్లా ఈ తీవ్రత తగ్గుతుందని నిర్మాతలు భావిస్తున్నారు. అయితే మెగా అభిమానులతో పెట్టుకుంటే ఇప్పుడే కాదు.. ఎప్పుడు విడుదల చేసినా సినిమాను ఫ్లాప్ చేయడం ఖాయమని వారంతా పోస్టులు పెడుతుండటంతోపాటు కామెంట్లు చేస్తున్నారు. దీనికి విరుగుడుగా అల్లు అర్జున్ ఏం చేస్తారో చూడాలి.

# పిలిచి అవకాశమిచ్చినా రాజమౌళికి నో చెప్పిన హీరోయిన్



బాహుబలి సిరీస్ తో దేశవ్యాప్తంగా, ఆర్ఆర్ఆర్ చిత్రంతో అంతర్జాతీయంగా పేరు తెచ్చుకొని భారీ అడ్వెంచర్ సినిమా తీయడానికి సిద్ధమవుతున్నారు దర్శక ధీరుడు రాజమౌళి. ఆయన తెరకెక్కించిన ప్రతి సినిమా బ్లాక్ బస్టర్గా నిలుస్తోంది. మహేష్ బాబుతో తీయబోయే సినిమా బిగ్ అడ్వెంచర్ గా సాగనున్నట్లు చెబుతున్నారుకానీ దీనిపై అధికారికంగా వార్తలైతే రాలేదు. రాజమౌళి సినిమాలో నటించాలని దేశవ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా కూడా హీరోలు, హీరోయిన్లు ఎదురుచూస్తున్నారని చెప్పొచ్చు. మొహమాటం లేకుండా తిరస్కరించింది వారికి ఒక్క అవకాశం వచ్చినా చాలంటున్నారు. అంతేకాదు.. మరికొందరైతే చిన్న చిన్న పాత్రల్లోనైనా చేస్తామని సంసిద్ధత తెలుపుతున్నారు. అంతగా వారు రాజమౌళి అవకాశం ఇస్తారేమోననే ఆశతో ఎదురుచూస్తున్నారు. అటువంటి రాజమౌళి పిలిచి మరీ తన సినిమాలో హీరోయిన్ గా నటించమంటే ఆ హీరోయిన్ మొహమాటం లేకుండా తిరస్కరించింది. దీంతో షాక్ తినడం రాజమౌళి వంతైంది. ఆ హీరోయిన్ ఎవరో కాదు.. క్యూట్ బ్యూటీ త్రిష. సంకోచించిన త్రిష రాజమౌళి పిలిచి మరీ ఆఫర్ ఇస్తే ఈ చెన్నై చిన్నది సింపుల్ గా నో చెప్పేసింది. కొన్నాళ్ల క్రితం కమెడియన్ సునీల్ హీరోగా దర్శక ధీరుడు మర్యాద రామన్న అనే సినిమా తీశారు. ఇది ఎంతో సంచలనాన్ని సృష్టించింది. అందులో హీరోయిన్ గా త్రిషను తీసుకోవాలని రాజమౌళి భావించారు. అప్పటికే త్రిష స్టార్ హీరోయి-న్ గా కొనసాగుతోంది. కమెడియన్ సునీల్ పక్కన అనేసరికి ఆమె కాస్తంత సంకోచించింది. రాజమౌళి లాంటి స్టార్ దర్శకుడు అయి-నప్పటికీ సునీల్ పక్కన నటించడం బాగోదు అనే ఉద్దేశంతో ఆ ఆఫర్ ను తిరస్కరించింది. సంకోచించిన త్రిష రాజమౌళి పిలిచి మరీ ఆఫర్ ఇస్తే ఈ చెన్నై చిన్నది సింపుల్ గా నో చెప్పేసింది. కొన్నాళ్ల క్రితం కమెడియన్ సునీల్ హీరోగా దర్శక ధీరుడు మర్యాద రామన్న అనే సినిమా తీశారు. ఇది ఎంతో సంచలనాన్ని సృష్టించింది. అందులో హీరోయిన్ గా త్రిషను తీసుకోవాలని రాజమౌళి భావించారు. అప్పటికే త్రిష స్టార్ హీరోయిన్ గా కొనసాగుతోంది. కమెడియన్ సునీల్ పక్కన అనేసరికి ఆమె కాస్తంత సంకోచించింది. రాజమౌళి లాంటి స్టార్ దర్శకుడు అయినప్పటికీ సునీల్ పక్కన నటించడం బాగోదు అనే ఉద్దేశంతో ఆ ఆఫర్ ను తిరస్కరించింది. గుణపాఠం నేర్చుకున్న రాజమౌళి దీంతో రాజమౌళి కూడా ఈ సంఘటన నుంచి ఓ గుణపాఠం నేర్చుకున్నారు. స్టార్ హీరోయిన్లు కాకుండా కొత్త హీరోయిన్లు అయితేనే బాగుంటుందనే ఉద్దేశంతో వారికోసం అన్వేషించి చివరకు సలోనిని ఎంపిక చేశారు. మర్యాద రామన్న సినిమా సలోనికి మంచిపేరు తీసుకువచ్చింది. ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా త్రిష ఈ సినిమా చేసివుంటే ఆమెకు మంచిపేరు వచ్చివుండేదని, సునీల్ తో సమానంగా కథానాయిక ప్రాధాన్యం ఉన్న సినిమాలా అయ్యేదంటున్నారు.

# 'మిస్టర్ బచ్చన్' షో రీల్ వచ్చేసింది!




రవితేజ హీరోగా రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ మూవీకి హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. 'షాక్', 'మిరపకాయ్' తర్వాత ఈ ఇద్దరి కాంబోలో వస్తున్న హ్యాట్రిక్ చిత్రమిది. సోమవారం మేకర్స్ 'మిస్టర్ బచ్చన్' షో రీల్ విడుదల చేశారు. హరీశ్ శంకర్ అంటే మాస్ పంచ్ డైలాగులకు పెట్టింది పేరు. అయితే, 'మిస్టర్ బచ్చన్' షో రీల్లో ఒక్కటంటే ఒక్క డైలాగ్ కూడా లేదు. వీడియో అంతా రవితేజ మాస్ యాక్షన్ చూపించారు. అందులోనూ హరీశ్ శంకర్ మార్క్ కనిపించింది. ఈ చిత్రంలో రవితేజ ఇన్కమ్ టాక్స్ ఆఫీసర్గా కనిపించబోతున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్థమవుతుంది. ఇందులో సీనియర్ నటుడు జగపతిబాబు రాజకీయ నాయకుడి పాత్రలో కనిపించారు. హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేను సైతం పరిచయం చేశారు. రవితేజతో ఆమె సీన్లు బావున్నాయి. తెలుగులో ఆమె నటిస్తున్న తొలి చిత్రమిదే. ఇక మూవీకి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని పనోరమా స్టూడియోస్ & టీ సిరీస్ సమర్పణలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వ ప్రసాద్ భారీ ఎత్తున నిర్మిస్తున్నారు.

# డాక్టర్ కొల్లూరు చిన్నా కు మరో రెండు జాతీయ అవార్డులు



**పెడన,జూన్ 18 (వార్తాప్రభ) :** పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్ (కెసిటి) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) కు మరో అరుదైన గౌరవం దక్కింది. విశాఖపట్నం కి చెందిన దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖ రత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులకు నిర్వాహకులు డా కొల్లూరిని ఎంపిక చేశారు. ఈ అవార్డులను గురువారం విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖ రత్న కళాపరిషత్ వారు నిర్వహించనున్న అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అసువులు బాసిన అమరజీవి పొట్టి శ్రీరాములు, భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు ప్రాణాలర్పించిన మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జాతీయ అవార్డులను డా. కొల్లూరి చిన్నా అందుకోనున్నారు. ఒకే వేదికపై రెండు ప్రతిష్టాత్మకమైన అవార్డులు డా. కొల్లూరి చిన్నా అందుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయం. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం, పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి శ్రీ వాసవి క్లబ్ వాసవి సేవాదళ్ తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు డా కొల్లూరి చిన్నా ను అభినందించారు.

# బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు.. గుడివాడ జనసేన పార్టీ నాయకుడు జేమ్స్ మృతి





**గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :** బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకుడు.. గుడివాడ జనసేన పార్టీ క్రియాశీలక నేత జేమ్స్ మంగళవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. కార్మిక నాయకుడిగా జేమ్స్ కు కార్మిక వర్గాల్లో మంచి గుర్తింపు ఉంది. నాగవరప్పాడులోని ఆయన స్వగృహం వద్ద జేమ్స్ భౌతిక కాయానికి పలు రాజకీయ పార్టీల నాయకులు.. కార్మిక సంఘాల నేతలు నివాళు లర్పిస్తు... ఆయన మృతికి సంతాపం తెలియజేస్తున్నారు. గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం జనసేన ఇన్ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఆపార్టీ నాయకులు కొదమల గంగాధర్, గుడివాడ అసెంబ్లీ నియోజకవర్గం జనసేన నాయకులు తదితరులు జేమ్స్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి జేమ్స్ నిరంతరం శ్రమించేవారనీ ఆయన స్ఫూర్తి ఆదర్శమని పేర్కొన్నారు. నాయకులు సనకా సు బ్బారావు మాట్లాడుతూ జేమ్స్ మృతి భవన నిర్మాణ కార్మిక సంఘానికి తీరని లోటని నివాళులర్పించారు.

**జనసేన పార్టీ బలోపేతానికీ కృషి వ్యక్తి.. :** గుడివాడ జనసేన సహాయ కార్యదర్శి గా జేమ్స్ అందించిన సేవలు అభినందనీయమని జనసేన గుడివాడ ఐటీ కోఆర్డినేటర్ చింతా దుర్గా రామకృష్ణ కొనియాడారు. జనసేన స్థాపించిన నాటి నుండి కష్టపడి తిరిగిన పెద్ద మనిషి.. 70 ఏళ్ల వయస్సులో జ్వరంతో బాధపడుతూ మరో ప్రక్క జనసేన పార్టీ కోసం ఆరోగ్యం కూడా పట్టించుకోకుండా తిరిగిన పెద్ద మనిషని రామకృష్ణ పేర్కొన్నారు.

**స్నేహం కోసం ప్రాణమిచ్చే మనిషి.. :** స్నేహం కోసం ప్రాణమిచ్చే మనిషి, విశాల దృక్పథం ఉన్న వ్యక్తి, కార్మిక నాయకుడు జేమ్స్ గారు ప్రభువు నందు నిద్రించారనీ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకుడు వెంపటి సైమన్ పేర్కొన్నారు.

**సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం నేతల నివాళులు..** భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి జేమ్స్ అనారోగ్యంతో గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది. కృష్ణాజిల్లా సిఐటియు అనుబంధం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.వి. గోపాల్ రావు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం జిల్లా అధ్యక్షుడు రాజీనాల సురేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ సి పి రెడ్డి, గుడివాడ పట్టణ కార్యదర్శి తమ్మిశెట్టి లక్ష్మణరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం జిల్లా మరియు గుడివాడ పట్టణ కార్యదర్శి రేపాని కొండ, భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం గుడివాడ పట్టణ అధ్యక్షుడు దాస్ శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొని జేమ్స్ కు పూలమాలలతో నివాళులు అర్పించారు.



ఆంధ్ర ప్రదేశ్ మంత్రి వర్యులు కొలుసు పార్థసారథి యాదవ్ కి ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పసాని రామకృష్ణ యాదవ్ మరియు ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపిన చిత్రం,ప్రక్కన డైనమిక్ లీడర్ , తెలుగుదేశ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ యాదమ్

**–విజయవాడ,జూన్ 18 (వార్తాప్రభ) :**



మంగళవారం పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్న కృష్ణా జిల్లా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు నిమ్మగడ్డ సత్యసాయి మరియు గూడూరు సురేంద్ర, సూరగాని సూరిబాబు, నిమ్మగడ్డ అరవింద్ మరియు సుంకర యువజిత్ తదితరులు..

**–గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :**



జనసేన నేత మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ను కలిసిన గుడివాడ జనసైనికులు.. కందుల రవి, పులప మహేష్, పేర్ని జగన్ లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ అభివృద్ధికి కీలక పాత్ర వహిస్తూ అందర్నీ సమన్వయం చేస్తూ, జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించి ఆంధ్ర రాష్ట్ర ఫుడ్ అండ్ సివిల్ సప్లై మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాదెండ్ల మనోహర్ కు అభినందనలు తెలియజేస్తున్న దృశ్యం.

**–గుడివాడ,జూన్ 18 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188